విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 02 మే 2025 8 పేజీలు

హక్కుల సాధనకు మేడే స్ఫూర్తి

విశాలాంధ్ర బ్యూరో- రాజమహేంద్రవరం: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సీపీఐ, జట్ల లేబర్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం రాజమండ్రిలో వేలాదిమంది కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. సీపీఐ కార్యాలయం వద్ద పతాకాన్ని పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ఎగురవేశారు. రెల్లి వీధి వద్ద పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజ, జట్ల సంఘం కార్యాలయం వద్ద జెండాను తాటిపాక మధు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు సీపీఐ జిల్లా నాయకులు, స్థానిక నాయకులు పి. దేవుడు బాబు, వెంకట్రావు, రొక్కం బాలకృష్ణ, కాళ్ళ అప్పలనాయుడు, నల్ల రామారావు, కె. దుర్గాప్రసాద్, ఆర్. వెంకట్రావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కొండావతి, సీనియర్ నాయకులు సేపని రవణమ్మ, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి సిదగం నౌరోజీ, ముప్పన కుమార్, ఉమా, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు రెడ్డి రమణ, ఆన్లైన్ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రామచంద్రరావు, పేపర్ మిల్ యూనియన్ నాయకులు భద్రరావు, రామకృష్ణ, జీవీ రామారావు, క్వారీ శాఖ కార్యదర్శి టి. నాగేశ్వరరావు, తాడితోట శాఖ కార్యదర్శి వానపల్లి సూర్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల లక్ష్మి, శెట్టి నాగమణి, ప్రజానాట్యమండలి నాయకులు రామరాజు, ప్రభుత్వ ఆసుపత్రి నాయకులు ప్రసాద్, మోహన్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు మద్దిలి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు విచ్చేశారు. అమలాపురం ప్రెస్ క్లబ్‌లో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వాసం శెట్టి సత్తిరాజు అధ్యక్షతన జరిగిన మేడే వేడుకల్లో ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి కె. సత్తిబాబు మాట్లాడారు.

▶ వివరాలు 8 లో

ఉభయగోదావరి జిల్లాల్లో ఘనంగా మేడే వేడుకలు

ఏలూరులో

తణుకులో

సామర్లకోటలో

భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉభయ గోదావరి జిల్లాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎర్రజెండాలు చేతబట్టి పలుచోట్ల ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికులు పోరాటాలు చేయాలన్నారు.

విశాలాంధ్ర-ఏలూరు: భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో 139వ మే డే ఘనంగా నిర్వహించారు. అరుంధతిపేట, పాలతూము సెంటర్, పాత బస్టాండ్, రామకృష్ణాపురం, మినీ బైపాస్ రోడ్డు,కండ్రిక గూడెం, రాణి నగర్, కొత్తపేట, కుమ్మరి రేవు తదితర ప్రాంతాల్లో సీపీఐ జెండాలను ఆవిష్కరించుకుని ఆర్.ఆర్. పేటలోని జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్ వద్దకు చేరుకున్న అనంతరం పార్టీ పతాకాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ ఆవిష్కరించి మాట్లాడుతూ భిన్న సంస్కృతులకు మతాలకు పండుగలు ఉన్నట్లే ప్రపంచంలోని యావత్తు కార్మిక వర్గానికి గొప్ప పండుగ మేడే అని తెలిపారు. 1886లో అమెరికాలోని చికాగో నగరం, హేమార్కెట్‌లో తమ హక్కుల కోసం జరిపిన పోరాటంలో అమరులైన కార్మికులు తమ వస్త్రాలను రక్తంలో ముంచి ఎగురవేసిన త్యాగాలకు చిహ్నంగా ప్రతి ఏడాది మే 1వ తేదీని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా కార్మికులకు పెద్ద పండుగగా జరుపు కుంటారని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం జరిపే పోరాటంలో హేమార్కెట్ అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ భారతదేశంలోని కార్మిక లోకం దశాబ్దాల తరబడి పోరాడి 44 చట్టాలు సాధించుకుంటే బిజెపి ప్రభుత్వం వాటిని నాలుగు కోడ్లుగా మార్చి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందని విమర్శించారు. బిజెపి ఎనిమిది గంటల పని విధానానికి తూట్లు పొడుస్తూ 2020 నుండి 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చి 12 గంటల 18 గంటలు పని చేయించేందుకు కుట్రలు చేస్తున్నారని, సమ్మె చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కు లేకుండా కార్మికులకు తీవ్రమైన అన్యాయాన్ని చేస్తుందని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశంలోని కార్మిక వర్గం 1926 నుండి 2014 వరకు కష్టపడి 44 చట్టాలు సాధించు కుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2014లో అధికారం చేపట్టిన నాటి నుంచి కార్మిక చట్టాలను తొలగించడానికి ప్రయత్నం చేస్తూ వాటిని నాలుగు కోడ్లుగా మార్చి 12 గంటలు, 18 గంటలు పని విధానాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఎఐటియుసి నాయకత్వంలో కేంద్ర కార్మిక సంఘాలన్నీ ఉద్యమాలకు సన్నద్ధమవుతున్నా యని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, ఏరియా కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ, ఎంఎ..హకీమ్, 16వ డివిజన్ కార్యదర్శి కొల్లూరి సుధారాణి, 28వ డివిజన్ కార్యదర్శి గొర్లి స్వాతి,ఉప్పులూరి లక్ష్మి,భవాని ఎర్ర వెంకటేశ్వరరావు,కనకం జగన్మోహనరావు, బాజీ, రసూల్, జుజ్జువరపు సురేంద్ర,మంద క్రాంతి కుమార్, బేతా శంకర్, అరుణ తార నాగేశ్వరరావు, పూజ్య లక్ష్మీ అరుణ, రవీంద్రనాథ్ ఠాగూర్,చంద్రశేఖర్ ఆజాద్, తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట : మేడే పురస్కరించుకొని సామర్లకోట పురవీధుల్లో కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. సామర్లకోట పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పెదరెడ్ల అర్జున్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే ఊరేగింపులో సీపీఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు అర్జున్‌రావు మడకల రమణ తదితరులు విప్లవ గేయాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ప్రదర్శన ఎల్లమ్మ చెరువు వద్ద నుండి విఘ్నేశ్వర థియేటర్ మీదుగా మటన్ సెంటర్ స్టేషన్ సెంటర్కు చేరుకుని అక్కడ ఉండి రథం సెంటర్ నుండి బల్ల మార్కెట్ మీదుగా పాత పోలీస్ స్టేషన్ మీదుగా మృతవీరుల స్థూపాలు ఉన్న పిఠాపురం రోడ్డులో పెద్ద ఏటి వరకు ఈ ఊరేగింపు సాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలకులు కార్మిక సంక్షేమ చట్టాలు అమలు చేయాలని, జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ప్రదర్శనలో సామర్లకోట మున్సిపల్ కార్మికులు కిషోర్ ఆధ్వర్యంలో భారీగా పాల్గొన్నారు. రైల్వే గూడ్స్ షెడ్డు నాయకులు, కార్మికులు, కంచి కామాక్షి కుమ్మరి సంఘం నాయకులు ఊరేగింపులో పాల్గొని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు.

తణుకు: ఎనిమిది గంటల పని అమలుకు 44 కార్మిక చట్టాలు ▶ మిగతా 2లో..

ఏలూరులో వినూత్న ప్రదర్శన

మేడే స్ఫూర్తి (1వ పేజీ తరువాయి)

పునరుద్ధరణ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ మేడే ఉద్యమ పోరాట స్ఫూర్తితో సంఘటిత పోరాటాలకు కార్మికులు సమాయత్తం కావాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. గురువారం మేడే వేడుకలు ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో తణుకులో ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల అరుణపతాకాలు ఆవిష్కరించి సభలు, సమావేశాలు నిర్వహించి పట్టణంలో కార్మిక ప్రదర్శన నిర్వహిం చారు. తొలుత సీపీఐ కార్యాలయం వద్ద భీమారావు అరుణపతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం రద్దు చేసి కార్మికులను కట్టుబానిసలను చేస్తున్నదన్నారు. కార్మికులు జీవించే హక్కు హరిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. అంతర్జాతీయ కార్మిక చట్టాలు, న్యాయ సూత్రాలు ఉల్లంఘిస్తూ ఎనిమిది గంటల పనికి తిలోదకాలిస్తూ 12 గంటలు పనికి అమలుకు పూనుకుంటుందన్నారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు మాట్లాడుతూ కార్మికుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా కనీస వేతనం రూ.36 వేలు అమలు,ఉద్యోగ భద్రతకు ఉద్యమించాలన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు సికిలే పుష్పకుమారి, ఎఐటియుసి,సీపీఐ నాయకులు కొంబత్తుల రవికుమార్, మందుల ముత్తయ్య, అనంత త్రివిక్రమ్, దాకే ముసలయ్య, దేవ పెద్దిరాజు,అట్రు వెంకట్రావు, సావారపు దేవీ, పిండి సత్యవతి,వలవల అరుణకుమారి,బొద్దాని మురళీ కృష్ణ, రాజశేఖర్ పతి, బొంగు శ్రీరామ్మూర్తి, కౌరు శ్రీను,ముద్దన మురళీ, ధర్మాని పుష్పలత, బోడపాటి నారాయణ, మార్లపూడి బర్నా,పెదపోలు వెంకట్రావు తదితరులు ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

ఏలూరు నగరంలో : ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ మేడే కార్యక్రమాన్ని ఏలూరు నగరంలో ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలైన జట్లు లాగుడుబండ్ల కార్మిక సంఘం, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్, ఏలూరు పట్టణ పొగాకు

పనివారల సంఘం,దక్షిణపు విధి సిపిఐ శాఖ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక మెయిన్ బజార్ జల్వాని సెంటర్లో జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘం స్తూపం వద్ద ఏఐటియుసి పతాకాన్ని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు ఆవిష్కరించగా, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పార్టీ స్థూపానికి పూలమాల వేశారు.ఆర్ఆర్ పేట ఎస్ ఆర్ టు వద్ద మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ మే డే స్తూపం వద్ద ఏఐటియుసి పతాకాన్ని బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరించగా స్థూపానికి మాజీ కౌన్సిలర్, యూనియన్ వ్యవస్థాపకులు చిలుకూరి రమేష్ కుమార్ పూలమాల వేశారు. వైఎంహెచ్ఏ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే అత్తులూరి సర్వేశ్వరరావు స్మారక స్థూపం వద్ద ఏఐటీయూసీ పతాకాన్ని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే ఆవిష్కరించారు. స్థూపానికి పట్టణ పొగాకు పని వారల సంఘం అధ్యక్షులు బి. పోతురాజు పూలమాలవేసి సర్వేశ్వరరావుకు నివాళులర్పించారు. స్థానిక దక్షిణ వీధి సిపిఐ స్థూపం వద్ద సిపిఐ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, మన్నవ కృష్ణ చైతన్య,బండి వెంకటేశ్వరరావు,పుప్పాల కన్నబాబు, ఎ. అప్పలరాజు మాట్లాడుతూ మేడే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మరియు ఏఐటీయూసీ నాయకులు పళ్లెం కిషోర్, కడుపు కన్నయ్య, బుగ్గల ప్రభాకర్, పోలా భాస్కర్, ఎస్. శ్రీనివాస్, పివి రమణ,సిహెచ్ హరినాథ్ బాబు,అరిగెల యోహాన్, వి. గంగరాజు, పెచ్చేటి శ్రీనివాసు, ఎస్.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం రూరల్ : ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా గురువారం మండలంలోని రూరల్ గ్రామాల్లో వాడవాడల సిపిఐ నేతలు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని సిపిఐ మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. గురవాయి గూడెంలో పల్లి గంగరాజు, పంగిడిగూడెంలో కుంచె పాప, పేరంపేటలో కలపాల శ్రీరాములు, గొల్లగూడెంలో చాకిరి సోమరాజు, తాడువాయిలో చందా త్రిమూర్తులు జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో కుంచే వసంతరావు, బాల యేసు, సాకిరి సురేష్, ఆశీర్వాదం, చిటికెన వెంకటేశ్వరరావు, కంకిపాటి రామారావు, అందుగుల శివ, ఝాన్సీ, తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయం: ఏపీమున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు నగర సమితి ఆధ్వర్యంలో ఏలూరు నగర కార్పొరేషన్ కార్యాలయం వద్ద, కార్పొరేషన్ పరిధిలో ఉన్న

వివిధమున్సిపల్ సర్కిల్ ఆఫీసుల దగ్గర మేడే ఏఐటీయూసీ పతాకాలను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం స్తూపం దగ్గర ఏఐటీయూసీ మేడే జండాలు ఆవిష్కరించారు.139 మేడే వార్షికోత్సవం సందర్భంగా ఏలూరు మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వివిధ సర్కిళ్లలో ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మేడే జెండా ఆవిష్కరణలు సభ జరిగాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు భజంత్రీ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాస డాంగే, జిల్లా నాయకులు పి. కిషోర్ మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు బకాయి ఉన్న డిఏ ఇంక్రిమెంట్ ఎర్న్ లీవ్ లను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఏఐటియుసి ఏలూరు నగర నాయకులు భాస్కర్ రావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు క్రాంతి,యూనియన్ సభ్యులు పేడారి వంశీ, డి.రవీంద్ర, భాస్కరరావు, నవీన్, దొడ్డిగర్ల నాగబాబు, రవి, వీరబాబు, కొండ, అంతరాజు కిరణ్, ప్రసాద్, లీల ప్రసాద్, కాకాని సుబ్బారావు, ఇంటి అశోక్, బంగారు లక్ష్మీనారాయణ, బంగారు దేవేంద్ర, బట్టు కృష్ణ, బంగారు మధు, కె.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

తూర్పువిప్పర్రులో : సంఘటితంగా పోరాడి కార్మికులు హక్కులు సాధించుకోవాలని ఇరగవరం మండల సిపిఐ కార్యదర్శి నామన వెంకటేశ్వరరావు అన్నారు. మేడే ఉత్సవాలను తూర్పువిప్పరులో ఘనంగా నిర్వహించి వాడవాడలా ఎర్ర జెండాలను

ఎగురవేశారు. ఈ సందర్భంగా నామన మాట్లాడుతూ కార్పోరేట్ జపం చేస్తున్న మోడీ పరివారం కార్మిక హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. తొలుత సిపిఐ కార్యాలయం వద్ద కుడుపూడి వెంకటరెడ్డి, అమర వీరుడు గంథ్రెడ్డి నరసింహారావు స్తూపం వద్ద మండల కార్యదర్శి నామన వెంకటేశ్వరరావు, పిల్ల కాలువ వద్ద అడ్డాల సత్యనారాయణ ఎర్ర జెండాలను ఆవిష్కరిం చారు. ఆయా కార్యక్రమాల్లో గుడిమెట్ల కోటేశ్వరరావు, కాటూరి రాముడు, గిద్ద సూర్యనారా యణ, గాలింకి వెంకటేశ్వరరావు, కోన సాయిబాబు, అడపా సత్తిపండు తదితరులు పాల్గొన్నారు

సిపాయిపేట: సిపాయిపేటలో ది తాడేపల్లిగూడెం ప్రాంతీయ తాపీ వడ్రంగి సెంట్రింగ్ రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ భవనంలో మేడే వేడుకలు యూనియన్ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యూనియన్ సీనియర్ నాయకులు పాలూరి లక్ష్మణరావు ఏఐటీయూసీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాలూరి లక్ష్మణరావు, ఏఐటీయుసి ఏరియా సమితి అధ్యక్షులు ఓసూరి వీర్రాజు కార్యదర్శి మందలపర్తి హరీష్, ఏఐటీయుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

పడాల శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారా యణ, భవన నిర్మాణ కార్మిక సంఘం ఏరియా కమిటీ కార్యదర్శి అత్తిలి బాబి, కోశాధికారి కోడె సాయి బాలాజీ తదితరులు ప్రసంగించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి స్థానిక ఏలూరు రోడ్డులో వాసవి ఆడిటోరి యంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బోడపాటి నాగేశ్వరరావు,రౌతు శ్రీనివాసు,మెండెం జేమ్స్, పంతం రామకృష్ణ, పాలూరి రాంబాబు,మాధు శ్రీను, సంఘం నాయుడు,శెట్టి సింహాచలం, కొప్పుల శ్రీనివాసు,రాజా వెంకట్రావు, మద్దూరి సత్యనారాయణ, కాకర్ల రాంబాబు, పెరికల శివ, షేక్ బాషా, గంధం శ్రీను, రామిశెట్టి శ్రీను,పువ్వుల గోపాలం, సత్యంశెట్టి సతీష్, ఉప్పులూరి మధు,కొల్లాటి శివకృష్ణ,కొల్లాటి రమణ, పిల్లంగోళ్ళ కృష్ణ,పర్ణ సతీష్, జైనుల గోవిందు, ఆంజనేయులు,చల్లా శ్రీనివాసరావు, కొప్పుల రాంబాబు,మానిపిరెడ్డి రాజు, శివ,గొలిగే రామకృష్ణ, ముప్పిడి నాగార్జున, మద్దూరి సూరిబాబు,గాది బాలాజీ, జోగినీడి ప్రసాదు, తక్కెళ్ళ శ్రీనివాసు,దూలం ఆనంద్,గంధం బాలాజీ, విశేష సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

లింగపాలెం: రంగాపురం గ్రామంలో ఆదర్శ ముఠా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో యూని యన్ అధ్యక్షులు మాదాస్ వెంకటేశ్వర అధ్యక్షతన మేడే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా

కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు మాట్లాడుతూ 1886 మే 1 పర్వదినాన ఏర్పడిన మేడే 139 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటాలు చేసిన చరిత్ర ఉందన్నారు. నేడు కార్మిక వర్గం క్లిష్టతరమైన సవాళ్లతో కూడిన పరిస్థితిని ఎదుర్కొంటుందని దీనిని తిప్పి కొట్టడానికి ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాదాస్ వెంకటేశ్వరరావు, డోలా సత్తిబాబు, కిషోర్,మానేపల్లి బాలకృష్ణ,గంగారావు తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు:పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణ పరిధిలోని, రెల్లి వీధిలో గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర సిపిఐ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఏఐటీయూసీ నాయకులు నెక్కంటి సుబ్బారావు

ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పట్టణంలోని స్థానిక ఏఐటియుసి జెండాను ఎగురవేసి, అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ అధ్యక్షుడు ధనాల శ్రీనివాస్, ఆకుల అప్పారావు, ముత్యాల రాంబాబు, ధనాల ఏడుకొండలు, పల్లా దుర్గారావు, రౌతు రాము, మహిళా పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఉగ్రవాదాన్ని అరికట్టాలి

మేడే సందర్భంగా ఏలూరులో వినూత్న కార్యక్రమం

విశాలాంధ్ర-ఏలూరు: ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను కాపాడుకుంటామని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్‌డాంగే, ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు పళ్లెం కిషోర్, జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘం అధ్యక్షులు పుప్పాల కన్నబాబు పేర్కొన్నారు. 139వ మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా ఏలూరు నగరంలో ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో కార్మికులు వినూత్నంగా భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన ఏలూరు గడియార స్తంభం సెంటర్ దగ్గర జట్లు లాగుడు బండ్ల కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ నిర్వహిం చారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీగా కార్మికులు 1వ పట్టణం ప్రధాన మార్కెట్ ప్రధాన వీధుల మీదుగా బిర్లా భవన్ సెంటర్,కన్నయ్య పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ప్రదర్శనలో కార్మికులు దేశాన్ని పట్టిపీడిస్తున్న ఉగ్రవాదాన్ని

అరికట్టాలని కోరుతూ ఒక కార్మికుడు ఉగ్రవాది వేషధారణలో తుపాకీతో ప్రజల్ని కాలుస్తున్నట్లు కలియతిరిగారు. దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న అధిక ధరలను అరికట్టాలని ఒక మహిళా కార్మికురాలు, కార్మికుడు గ్యాస్ సిలిండర్ ఆకృతిని, తన భుజంపై మోస్తూ ఈ ధరల భారం మోయలేక పోతున్నామని ప్రదర్శన ముందు భాగంగా నడవసాగారు. మరో ఇద్దరు కార్మికులు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రదర్శిస్తూ మేడే ప్రదర్శన ముందు బాగాన ఆకర్షణగా నిలుచున్నారు. మేడే కార్మికుల ప్రదర్శనలో ఈ విధంగా వినూత్నంగా కార్మికులు ప్రజల సమస్యల పట్ల ప్రదర్శనలో పాల్గొనడం చూసి,ప్రజానీకం వారిని విశేషంగా తిలకించారు.

ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్ డాంగే, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వ్రరావు, జిల్లా నాయకులు పి. కిషోర్, జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘం అధ్యక్షులు పుప్పాల కన్నబాబు మాట్లాడుతూ 1886లో అమెరికా చికాగో నగరంలో జరిగిన మహత్తర పోరాటమే మేడేకు నాంది పలికిందని అన్నారు. కార్మికుల రక్తంలో తడిసిన దుస్తులే ఎర్రజెండాగా మారి పోరాడే కమ్యూనిస్టు పార్టీలకు చిహ్నంగా మారాయని గుర్తు చేశారు. మేడే పోరాటస్ఫూర్తితో 1917లో రష్యాలో సోషలిస్టు విప్లవం జయప్రదం అయ్యిందన్నారు. ఆ విప్లవ భావాలతో భారతదేశంలో 1920లో ఏఐటియుసి ఏర్పడిందని అన్నారు. మేడే స్ఫూర్తితో బిజెపి అనుసరిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పగొడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఏలూరు ఏరియా కార్యదర్శి ఎ.అప్పలరాజు, నాయకులు బి.జగన్నాధరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ నాయకులు క్రాంతి, బజారు లాగుడు జట్లు యూనియన్ కార్యదర్శి వంగల గంగరాజు, కోశాధికారి పెచ్చెట్టి శ్రీను, కమిటీ నాయకులు ఎస్.సోమేశ్వరరావు, గౌరిల్లా అప్పారావు, పెచ్చెట్టి నూకరాజు, కరణం సురేష్, కంటపురెడ్డి భాస్కరరావు, ఎస్.బాపూజీ, ఘంటసాల దుర్గాప్రసాద్, సుందరపు శ్రీను, యాదగిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులకు ప్రజల సహకారం

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెం గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులకు గ్రామానికి చెందిన బాల సుబ్బారావు విద్యార్థుల కోసం బ్లాక్ బోర్డును బహు కరించారు. విద్యార్థుల సౌలభ్యం కోసం దీన్ని అందజేయడం పట్ల గ్రంథాలయ అధికారి వెంకటరమణ దాతకు కృతజ్ఞతలు తెలిపారు.వేసవి శిక్షణ తరగతులకు ప్రజల నుంచి సహకారం రావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సమసమాజ నిర్మాణానికి సీపీఐ పోరాటం

వాడవాడలా ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర-నూజివీడు : నూజివీడు మండలంలోని పలు గ్రామాల్లో కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సిపిఐ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన సెంటర్లలో ఉన్న అమరవీరుల స్థూపాల వద్ద ఎర్రజెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిపిఐ నాయకులు కొమ్మన నాగేశ్వరరావు, అక్కినేని ఆంజనేయ ప్రసాద్, అక్కినేని వరప్రకాశరావు, గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శి మడుపల్లి నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు. గొల్లపల్లి గ్రామంలో సిపిఐ నియోజకవర్గ నాయకులు నిమ్మగడ్డ నరసింహ ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించి మేడే వేడుకలు నిర్వహించారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో : ప్రభుత్వాలు కాలరాస్తున్న కార్మిక హక్కులను, చట్టాలను మేడే స్ఫూర్తితో సాధించుకోవడానికి కార్మికులు ఉద్యమించడానికి సిద్ధంగా ఉండాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు చలసాని వెంకటరామారావు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా

ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నూజివీడులో కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభల్లో ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ కోసం, కార్మిక హక్కుల రక్షణ కోసం కార్మిక వర్గం పోరాట వారసత్వాన్ని కొనసాగించాలన్నారు. పెట్టుబడిదారుల, పాలకుల కుట్రలను భగ్నం చేసి కార్మిక వర్గం తమ హక్కులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసి ప్రజా సంపదను పెట్టుబడిదారుల పరం చేస్తున్నారని విమర్శించారు. తొలుత కార్మిక భవన్ వద్ద కార్మిక ఉద్యమ నేత కొటారు నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్యాస్ కంపెనీ వర్కర్ల ఆధ్వర్యంలో, బిల్డింగ్ అండ్ ముఠా వర్కర్స్ యూనియన్ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో రామారావు ఎర్ర జెండా ఆవిష్కరించారు. అనంతరం పెద్ద గాంధీ బొమ్మ సెంటర్లో ముఠా కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో రామారావు కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద, కోరమండల్ పెయింట్ వద్ద, కోఆపరేటివ్ బ్యాంకు వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆయా సంఘాల కార్మికుల మధ్య ఎర్రజెండాను ఆవిష్కరించి కార్మికులకు మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి చాట్ల , ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాసరావు, కోఆపరేటివ్ ఉద్యోగుల సంఘం నాయకులు అక్కినేని ఆంజనేయ ప్రసాద్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాకా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం: కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలకులకు మేడే స్ఫూర్తితో తగిన గుణపాఠం చెప్పాలని,

కార్మిక హక్కుల సాధనకు బలమైన ఉద్యమాలు నిర్మించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని గురువారం మున్సిపల్ వర్కర్స్ కాలనీ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, చినరంగని పాలెం, శ్రీనివాసా సెంటర్, తిరుమల కళాశాల, బంధ్రోతుల చెరువు తదితర ప్రాంతాల్లో ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఎర్ర జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో చెల్లబోయిన మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో ఎన్నో పోరాటాలు చేసి సాధించిన కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు మార్చేశారని దీన్ని సంఘటితంగా అడ్డుకోగలిగామన్నారు. ఎనిమిది గంటల పని దినాలకు పాలకులు మంగళం పాడేస్తున్నారని, కనీసం యూనియన్ పెట్టుకునే హక్కు కాలరాశారని చెల్లబోయిన ధ్వజమెత్తారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి మల్లేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం.లక్ష్మీపతి నీలాపు శ్రీను, బంగారు శివ, మిల్లు వర్కర్స్ యూనియన్ నాయకులు పి.యాకోబు, పాలా త్రిమూర్తులు, జనతా డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, మోషే తదితరులు పాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో : భీమవరం: క్లాప్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ఏఐటీయుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్స్ కు

ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలకు, అపరిష్కృ డిమాండ్ల సాధ నకు, ఉద్యోగాల క్రమబద్ధీకరణకు పోరాడాలని ఆయన దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజు, శివ, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో : కార్మిక వర్గ శ్రేయస్సు కోసం సమ సమాజ నిర్మాణం కోసం, కార్మిక వర్గ శ్రేయస్సుకోసం పోరాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్, ఎస్టీయూ

రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మేడే పురస్కరించుకుని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.రావు జండా ఎగరవేయగా కార్మికులనుద్దేశించి సాయి శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర నాయకులు కె.వి.రామచంద్రరావు, వై. సూర్యనారాయణ, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎం ఆర్ పి రాజు, బి.అరుణ, డివిఎస్ కుమార్, జేవిన్వి రాజు, ఏఎస్ రాజు పి శ్రీనివాసరావు పాల్గొన్నారు. భీమవరం సిపిఐ కార్యాలయం వద్ద జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్ సిపిఐ జెండా ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాసరావు, కే.ఎన్.వి. బ్రహ్మం, వాసంశెట్టి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

భీమవరం రూరల్‌లో : మే డే సందర్భంగా భీమవరం రూరల్ మండలంలోని నాగిడిపాలెం, నాగేంద్రపురం, కొత్తపూసలమర్రు గ్రామాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్ ఎర్ర జెండాలను ఆవిష్కరించి

మాట్లాడారు. సీపీఐ కార్మిక చట్టాల అమలు కోసం నిరంతరం కృషి చేస్తుందని అధిక ధరలు తగ్గించాలని కూలి రేట్లు పెంచాలని రైతులకు గిట్టుబాటు ధర కావాలని సిపిఐ ఉద్యమిస్తుందని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగిడి తులసిరావు, తిరుమాని కామేశ్వరరావు, నాగిడి నాగరాజు, తిరుమాని చంటిరాజు, తిరుమాని శ్రీరాములు, నాగిడి గోవిందు, రామ జోగి, తిరుమాని లక్ష్మీనారాయణ, నాగిడి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకులకు వ్యతిరేకంగా పోరాడాలని మేడే స్ఫూర్తితో బలమైన ఉద్యమాలు నిర్మించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి మండల

నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని గురువారం పట్టణంలోని ప్రాంతాల్లో సిపిఐ ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో ఎన్నో పోరాటాలు చేసి సాధించిన కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు మార్చేశారని దీన్ని సంఘటితంగా అడ్డుకోగలిగామన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో పరిశ్రమలు ప్రైవేటీకరణ, ఉద్యోగాల కాంట్రాక్టీకరణతో తక్కువ వేతనాలు, పని భద్రత లేకపోవడం ఎన్నో సమస్యలతో కార్మికులు రోడ్డున పడ్డారని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు వద్దాది మేరీ, నాగరాజు నాగలక్ష్మి, నిమ్మకాయల కుమార్, అల్లం రాము, పెంట దుర్గ, నడిమింటి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

గుడిపాడులో : దేశానికి వెన్నెముక రైతు అయితే ఆ రైతాంగానికి వెన్నుదన్నుగా ఉండేదిమాత్రం శ్రామిక వర్గమేనని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు అన్నారు. మండలంలోని గుడిపాడు గ్రామంలో గురువారం మేడే వేడుకలను చంద్ర రాజేశ్వరరావు గ్రంథాలయం వద్ద

కార్మిక కర్షక వర్గాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామ ప్రముఖులు ముళ్ళపూడి వెంకటేశ్వర రావు భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరించారు. రాయంకుల మాట్లాడుతూ రైతాంగానికి శ్రామిక వర్గానికి ఒకరిపై ఒకరికి అవినాభావ సంబంధం ఉంటుందని రైతాంగానికి శ్రామిక వర్గం వ్యవసాయ రంగంలో తోడ్పాటు అందిస్తారని దీనికి ప్రతిఫలంగా రైతులు శ్రామిక వర్గానికి కష్టసుఖాల్లో ఆర్థిక సహాయం అందుస్తూ అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ మోహన్ రావు, కర్ర రామకృష్ణ, కుమారి, కొల్లి శేషారావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడు : 8 గంటల పనికై పోరాడి అమరులైన వారి స్ఫూర్తిని కొనసాగించడానికి దీక్షా దినంగా నిర్వహించుకునేదే మేడే అని,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు

పేర్కొన్నారు.సిపిఐ ఆధ్వర్యంలో పెంటపాడు గేటు సెంటర్ లో మేడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను కళింగ లక్ష్మణరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 8గంటల పని కోసం 1886 సంవత్సరంలో చికాగో నగరంలో కార్మిక యోధులు బలిదానాలు చేశారని తెలిపారు. 8 గంటల పని విధానం రద్దుచేసి రోజుకు 12 గంటల నుంచి 15 గంటల పనిని చట్టబద్ధం చేసేందుకు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పూనుకుంటోందని, కార్మికవర్గమంతా దీనిని వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బండారు శ్రీనివాసరావు, మెరుపో జాన్ రాజు,దిద్దే నాగేశ్వరరావు, మోర్ల కిషోర్,కొణతాల నాగరాజు ఎవరైనా చూడు ఫోటో తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంటపాడు గేట్ సెంటర్లో :మేడే పురస్కరించుకొని ఏఐటీయూసీ అనుబంధ సంస్థ అయిన భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెంటపాడు గేట్ సెంటర్లో మేడే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఏరియా కమిటీ గౌరవ అధ్యక్షులు బోడపాటి

నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు.అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, ఏరియా కమిటీ గౌరవ సలహాదారు మద్దూరి సత్యనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంఘంను పునరుద్ధరించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి భవన నిర్మాణ కార్మికులందరూ సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోడే సాయి బాలాజీ, సైద్ అక్బర్ బాషా, పిల్లంగోల కృష్ణ, పర్ల సతీష్, సందాక కొండ తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం: కార్మికుల సమస్యల సాధనకు అనేక పోరాటాలు చేసిన పార్టీ సిపిఐ అని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నెక్కంటి సుబ్బారావు అన్నారు. మేడేను పురస్కరించుకుని

నరసాపురం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, మృత్యుంజయ నగర్, కొబ్బరి కాయల వర్తక సంఘం, రెల్లి పేట,ఆర్టీసీ ఎంప్లాయ్స్ యూనియన్, ఎల్బిచర్లలో గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.పట్టణ కార్యదర్శి ఆరేటి మృత్యుంజయ రావు మాట్లాడుతూ నిరంతరం కార్మికుల సమస్యల సాధనకు పాటు పడుతూ అనేక విజయాలు సాధించిన పార్టీ సీపీఐ అన్నారు. కార్మికులకు ఎల్లప్పుడూ సీపీఐ అండగా ఉందన్నారు. కార్యక్రమంలో దొంగ పూర్ణ చంద్రరావు,నాగెళ్ల భాస్కర రావు,బత్తుల కృష్ణజౌదుల వెంకట రత్నం, ▶మిగతా 4లో..

సీపీఐ పోరాటం (3వ పేజీ తరువాయి)

రాట్నాల నారాయణరావు, వెంకట్రావు, ఆరేటి నాగు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపురం: కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్ని విధాల కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురం విద్యుత్ శాఖ

కార్యాలయంలో రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్స్ యూనియన్ 327 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే ఉత్సవాలకు మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కట్టుంగ నాగేశ్వరరావు, ఘంటసాల వెంకటేశ్వర రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. విద్యుత్ శాఖ లో క్రింది స్థాయి నుంచి సిబ్బంది కి ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీసుకు వెళ్తామన్నారు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ 24గంటలు పని చేసే సెక్టార్ పవర్ సెక్టార్ అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్ని విధాల సహకరిస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్స్ యూనియన్ 327 డిస్కం అధ్యక్షుడు భూక్యా నాగేశ్వరరావు కార్మికుల సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ రఘునాథబాబు, ఈఈ కె. మధు కుమార్, పలు డివిజన్ల డీఈఈ, ఏఈఈ లు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలోని సీపీఐ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు, కార్యకర్తల మధ్య సిపిఐ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయరాజు మాట్లాడుతూ కష్టజీవుల కోసం ఎర్రజెండా నిరంతరం అనేక పోరాటాలు

కొనసాగిస్తుందని తెలిపారు. మండలంలోని రాజవరం గ్రామంలో శాఖ కార్యదర్శి రేలా నరసింహారావు జెండాను ఆవిష్కరించారు. ఎర్రం పేట గ్రామంలో సీనియర్ నాయకులు దుగ్గిరాల నారాయణరావు జెండాను ఎగరవేశారు. తిమ్మన కుంట గ్రామంలో శాఖ కార్యదర్శి చొక్కా బాలస్వామి జెండాను ఆవిష్కరించారు. కనకద్రి పురం గ్రామంలో భాస్కర్ రావు జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమాలలో పట్టణ కార్యదర్శి ఎస్కే బాజీ, వెలగల నాని, మట్టా రామకృష్ణ, అయినపర్తి మహేష్, రాంబాబు, ప్రత్తిపాటి గంగరాజు, చిన్నారి, శ్రీను, వీర్రాజు, ఎర్రావుల గాంధీ, చింతలపూడి దుర్గారావు, పెద్దకాపు, తదితరులు పాల్గొన్నారు.

ఉండి : మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక కోడ్‌లు రద్దుకు, కార్మిక హక్కుల సాధనకు ఉద్యమించాలని సిపిఐ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మేడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు

మాట్లాడుతూ కార్మిక హక్కులను కాల రాస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి పున్నాని అప్పారావు, వివిధ గ్రామాల శాఖా కార్యదర్శులు కోన గొల్లయ్య, మంతెన కృష్ణ, కర్రి సూరిబాబు, వీరన్నపల్లి పెద్దులు, కే వెంకన్న వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తమరాని శ్రీనివాసు, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్రం శెట్టి శాంత మణి, లంక సీతమ్మ, అనేపు లక్ష్మి, అందూరు సూర్యనారాయణ, వెంకన్న ఎర్రం శెట్టి రాజేశ్వరరావు, జుత్తిగ నాగ ముని, తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి: మేడే దినోత్సవం చింతలపూడి పట్టణం, మండలంలో సిపిఐ – ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మిక హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ జెండాను మండల కార్యదర్శి తొర్లపాటి బాబు ఆవిష్కరించారు. పాత బస్టాండ్ మున్సిపల్ వర్కర్స్ స్తూపం వద్ద ఏఐటీయూసి జండాను జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య, పట్టణ ముఠా వర్కర్స్

యూనియన్ స్తూపం వద్ద జెండాను ఆ సంఘం అధ్యక్షులు మొగలి శ్రీనివాసరావు , ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎంప్లాయిస్ యూనియన్ స్తూపం వద్ద జెండాను ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ నారాయణరావు, ఫైర్ స్టేషన్ సెంటర్ మండల ముఠావర్కర్ సీనియర్ స్తూపం వద్ద ఆ సంఘం అధ్యక్షులు కే అప్పారావు సిపిఐ ఆఫీసు భవనంపై సిపిఐ జెండాను సిపిఐ మండల సహాయ కార్యదర్శి దంతా కృష్ణ లు ఆవిష్కరించారు. అనంతరం కంచర్ల గురవయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభలో ఎస్కే కాలేషా, గంధం అంజమ్మ, ఆర్ మరియమ్మ, వెలగాడి అనురాధ, ఏఐవైఎఫ్ జిల్లా కోకన్వీనర్ తొర్లపాటి రాజు, ప్రజానాట్యమండలి కళాకారులు ఎం అలెగ్జాండర్, విప్లవ గేయాలు ఆలపించారు. కొవ్వూరు కృష్ణ గట్టు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. చింతలపూడి మండలంలో రేచర్లలో కంచర్ల గురవయ్య దంతా కృష్ణ, ఎండపల్లి లో ఎస్కే లాల్ బి, గనిజర్లలో బోయ రాఘవ, పాత చింతలపూడిలో ముల్ల గిరి లాజరు, ముల్లగిరి అలెగ్జాండర్, ఎర్రగుంటపల్లి లో పుల్లూరి శ్రీరామా చారి, మద్దిమద్దిన గూడెంలో రాజు, బోయిన శ్రీను కంద్రిగూడెంలో పెనుమత్స రామరాజు, గనిజర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం స్తూపం వద్ద చేపల్లి శ్రీనివాసరావు, వన సంరక్షణ సమితి స్తూపం వద్ద ఆ సంఘం అధ్యక్షులు దోలా రాజేష్, చింతలపూడి పట్టణంలో కోర్టు ముందు ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘం స్తూపం వద్ద జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు, జెండాలు ఆవిష్కరించారు. గనిజర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసమే జరిగిన పోరాటంలో చికాగో నగరంలో కార్మికులు సాధించుకున్న విజయమే మేడే అన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు కార్మికులు సాధించుకున్న అనేక హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కార్మికులకు పని దినాలు కల్పించాలని, వన సంరక్షణ సమితిలో పనిచేస్తున్న వన సంరక్షణ సమితి సభ్యులకు రెండు ఎకరాల భూమిని వారికి వ్యక్తిగతంగా కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనే డిమాండ్ చేశారు.

కుక్కునూరు: మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐ కుక్కునూరు మండల సమితి ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి.కుక్కునూరు మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో పార్టీ శ్రేణులు జెండా ఆవిష్కరించారు. సీతారామనగరం,పెదరాయిగూడెం, కోమట్లగూడెం, దాచవరం గ్రామాల్లో కూడా మేడే వేడుకలు నిర్వహించారు.ఈ

సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల,సీపీఐ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి మాట్లాడారు. చికాగో నగరంలో తమ సమస్యల కోసం.. కొందరి కార్మికుల ప్రాణత్యాగంతో కోట్ల మంది కార్మికుల జీవితాల్లో వెలుగు నింపిన రోజునే మే 1వ తేదీన ప్రపంచ కార్మికుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు జిల్లా సమితి సభ్యులు కొన్నె. లక్ష్మయ్య, కూరాకుల. బాబూరావు, మండల కార్యవర్గ సభ్యులు మడిపల్లి. రమణయ్య, గిరిజన సంఘం నాయకులు పాపారావు, పల్లాల.భిక్షం, కూసం.రాములు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే ద్వారకాతిరుమల మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ద్వారకా తిరుమలలో సీపీఐ పతాకాన్ని జిల్లా

కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ మేడే ప్రాముఖ్యతను వివరించారు. బికేయంయు రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,సిపిఐ ద్వారకా తిరుమల మండల కార్యదర్శి గొలిమే బాల యేసు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో మండలంలో కార్మిక వర్గం, శ్రామిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిపిఐగా వ్యవసాయ కార్మిక సంఘంగా కృషి చేస్తామని తెలిపారు .గొల్లగూడెంలో సిపిఐ కార్యదర్శి సిహెచ్ రాజు, సింగవరంలో రాజమండ్రి సుబ్బారావు, మొద్దుల గూడెంలో ముంగమూరు జ్ఞానేషు సిహెచ్ పోతే పల్లెలో గంజి పెద్దిరాజు, కోడిగుడెంలో డొక్కా బాలాజీ, కొమ్మరలో తానిగడప రాజు, తిమ్మాపురంలో సిపిఐ కార్యదర్శి యడ్లపల్లి రమేష్ పార్టీ పతాకాలను మేడే సందర్భంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ద్వారకా తిరుమల మండల సహాయ కార్యదర్శి మాంద్రు బాలరాజు,మండల కమిటీ సభ్యులు పెండ్లి భూషణం తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడు : 139వ మేడే వేడుకలను మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వేలేరుపాడు సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్ జెండా

ఆవిష్కరించగా మిగిలిన అన్ని శాఖలలో ఆయా శాఖ ప్రతి నిధులు జెండా ఆవిష్కరణ చేసి మేడే విశిష్టతను తెలియజేశారు. కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్రా మధు, నాయకులు పిట్టా వీరయ్య, బంధం నాగేశ్వరరావు, కురిమల వెంకటేశ్వర్లు, కరటం వెంకటేశ్వర్లు, మడివి కామయ్య, కంగాల గంగరాజు, కాకా ముత్యాలరావు, మడకం దేశమ్మ, పాయం చుక్కమ్మ, మచ్చ చంద్రరావు, చందా రామాదేవి, కరక ముత్యాలు, మడకం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

టి.నరసాపురం: మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. ముందుగా టి నరసాపురంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి

తాడిగడప జయరాజు, బందంచర్ల గ్రామంలో వీరంకి వెంకట్రావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి కార్మికులను బానిసలుగా చేస్తున్నదని విమర్శించారు. అధిక ధరలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపారావు, పులి సత్యనారాయణ, దేవరపల్లి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడులో ఏఐటియుసి ఆధ్వర్యంలో : పెదపాడు, కొత్తూరు, వట్లూరు, అప్పనవీడు, ఏపూరు తదితర పంచాయతీల దగ్గర ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్ డాంగే, జిల్లా నాయకులు పి.కిషోర్ మేడే జెండా

ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 010 పద్దు జీతాలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి,తమ్మిరాజు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం: కార్మికులు హక్కులు సాధించిన రోజు మేడే అని న్యాయవాది, సీపీఐ మండల కార్యదర్శి నెక్కంటి

క్రాంతి కుమార్ అన్నారు. నరసాపురం మండలం సరిపల్లిలో మేడే సందర్భంగా సీపీఐ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. పోరాటాలతో చట్టాలు రూపొందించారని, ప్రభుత్వాలు వాటిని అమలు చేసి కార్మికుల శ్రేయస్సు కు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో ఎనమదుర్తి నాగేశ్వరరావు, దిడ్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోట: కార్మికుల హక్కులు పరిరక్షించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని,ప్రజలు కార్మిక శక్తులు ఐక్యమై ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని, సిపిఐ మండల కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు పిలుపు నిచ్చారు. 139 వ మేడే పండుగను మండలంలో కామవరపుకోట,

కొత్తూరు, కొండగూడెం, పాతూరు, ఆడమిల్లి, రతనగిరి నగర్ తదితర గ్రామాల్లో ఎర్ర తోరణాల అలంకరించి సిపిఐ,ఏఐటియుసి జెండాల ఆవిష్కరించి మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కొత్తూరు ముఠావర్కర్ సీనియర్ కార్యాలయం వద్ద సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు అరుణ పతాకాన్ని ఆవిష్కరించగా, కామవరపుకోట చౌత్ర సెంటర్లో సిపిఐ సీనియర్ నాయకుడు అడపా సత్యనారాయణ ఆవిష్కరించారు.అనంతరం ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు అధ్యక్షతన జరిగిన సభలో టీవీఎస్ రాజు మాట్లాడుతూ కార్మికులకు 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టి కార్మికుల శ్రమను దోచుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం చేసే ప్రయత్నాలను కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారా తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుద్దేటి సత్యనారాయణ,మండల మండల కార్యవర్గ సభ్యులు చలమల శ్రీనివాసరావు,టి రామలుమ్మ, మీసుగుల దుర్గారావు, ఏఐటీయూసీ నాయకులు కోతాటి వెంకటేశ్వరరావు, బివి రాఘవులు,మారం సత్యనారాయణ, పరసా శ్రీను, పిల్లి ప్రసాద్,దొడ్డకుల సత్యనారాయణ,జువ్వా నారాయణ,జల్లి శ్రీనివాసరావు, కొడిగంటి సోమరాజు, నల్లమోతుల కృష్ణ,ఆర్టీసీ పోర్టర్స్ నాయకుడు ఈదర ఆంజనేయరాజు,తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక వర్గం పునరంకితం కావాలి

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : కార్మికులు, కర్షకులు ఐక్యతతో మెరుగైన సమాజం కోసం పునరంకితం కావాలని ఎస్‌టియు రాష్ట్ర నాయకులు, కార్మిక నాయకులు పి సుబ్బ రాజు పిలుపునిచ్చారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కార్మిక వర్గం క్లిష్ట మైన సవాళ్లను ఎదుర్కొంటున్నా ధైర్యంగానే ప్రతిఘటి స్తుందని అన్నారు. ప్రభుత్వ విధానాల మూలంగా దేశంలో ఎన్నడూ లేనంతగా ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా శ్రామిక మహిళల సంఖ్య రోజురోజుకీ పెరుగుతూ దేశ సంపద సృష్టిలో ప్రత్యక్ష పాత్ర సాగిస్తున్నా వారి పట్ల వివక్షత తప్పడం లేదని అన్నారు. ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అద్దాల సత్యనారాయణ మేడే జెం డాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడబాల రత్న ప్రసాద్ సౌజన్యంతో మహిళా కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుబ్బా రావు, రవిశంకర్ పట్నాయక్, ఎస్ నగేష్, ఓం నమశ్శివాయ, అడబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు గాంధీ పుచ్చలపల్లి

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : తెలుగు నాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరైన పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిస్టు గాంధీగా పేరొందారని గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. రమణయ్య పేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి నుంచి వంశపారంపర్యంగా లభించిన యావదాస్తిని నిరుపేదలకు పంచిన గొప్ప మానవతావాది అని అన్నారు. గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహిత్యం, పటేల్ వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని పాత తరం నాయకులు వర్ణిస్తారని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అడబాల రత్న ప్రసాద్, పి సుబ్బరాజు, ఎస్ నగేష్, ఓం నమశ్శివాయ, రవిశంకర్ పట్నాయక్ పాల్గొన్నారు.

ఆదివాసీలపై దాడులు ఆపి చర్చలు జరపాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం దాడులు ఆపి వారితో చర్చలు జరపాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. ఏపి రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం రామవరం రంగ వల్లి నగర్ వద్ద గురువారం మే డే వేడుకలను నిర్వహిం చారు. తొలుతగా మే డే జెండాను ఆవిష్కరించి ఆ వీధుల్లో ప్రదర్శన చేశారు. అనంతరం కర్నాకుల మీడియాతో మాట్లా డుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు మే డేను జరుపు కోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కాలరాస్తుందని ఆరోపించారు. కాశ్మీర్‌లో ఉగ్ర దాడి కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. పాకిస్తాన్ టెర్రరి స్టులను హతమార్చలేక పోతున్నారు కానీ దేశంలో పుట్టిన అణగారిన, అధివాసీలపై కాల్పులు జరిపి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, పిడిఎం యు (వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ఏపీ ఆర్‌సిఎస్ నాయకులు దేశెట్టి సురేష్, సోమరాజు, డాన్ శీను, దేవి, నిరీష, తిరుపతమ్మ, సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర జెండా ఎగిరింది

విశాలాంధ్ర - నిడదవోలు : ఎందరో త్యాగమూర్తుల పోరాట ఫలితంగా కార్మికుల హక్కులు సాధించాగా మేడే పం డుగ వచ్చింది ఎర్రని జెండా ఎగిరిందని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రేఖా భాస్కరరావు అన్నారు. సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే దినోత్సవం 139 వ మే డేను నిడదవోలులో సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పార్టీ శాఖల్లో యూని యన్ కూడళ్లలో అరుణ పతకాలను యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిడదవోలు సిపిఐలోని కార్మిక విభా గాలలోని సభ్యులు ఎర్రని వస్త్రా లను ధరించి, ఎర్రని ఏఐటీయూసీ జండాలను చేతభూని జరి పిన భారీ ర్యాలీ ప్రదర్శనతో నిడదవోలు పట్టణం ఎరుపెక్కింది. పార్టీ శాఖలు, ఏఐటీయూసీ అనుబంధ సం ఘాలు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు, లేబర్ కోడ్లు రద్దు చెయ్యాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినా దాలు చేశారు. అనంతరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో సీపీఐ నియోజక వర్గం కార్యదర్శి మాముడూరి నాగేం ద్ర వరప్రసాద్ అధ్యక్ష తన జరిగిన సభలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆది నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మేడే సందేశం ఇచ్చారు. మున్సిపల్‌కార్మికులు, ఇతర సం ఘాల కార్మి కులు మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణను ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా ఏఐటీ యూసీ రాష్ట్ర నాయకులు రేఖా భాస్కరరావు మాట్లాడుతూ. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరి స్తున్న కార్మిక వ్యతిరేక విధా నాలుకు పోరాటం ఒక్కటే మార్గ మని, ప్రభు తరంగ సంస్థల ప్రైవేటీ కరణ పేరుతో దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్నారని, దేశాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించు కొవటానికి కార్మిక వర్గం సిద్ధం కావాలనిపిలు పిచ్చారు విశ్రాంత ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయ కులు ఏ. నరసింహారావు, యూనియన్ నాయకులు ప్రసంగిం చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి క్రొవ్విడి నాగ రాజు, గన్నాబత్తుల సత్యనారాయణ, మెయిలి శ్రీను, రామిశెట్టి సత్తి బాబు, బీజ అప్పారావు, కోసూరి శ్రీను, రొంగల శ్రీను, కాకి అప్పల రాజు, బొచ్చా ముద్దు కృష్ణ, బండారు రాంబాబు, బొచ్చా దుర్గా ప్రసాద్, బంగారు శ్రీహరి, తురుగోపు నాగేశ్వరావు, పెంట పాటి వెంకటరావు, బద్ది సూరిబాబు, చోడిశెట్టి లోవరాజు, జల్లా వెంకటేశులు, వీర్రాజు, పొలిమాటి తాతబ్బాయి, గాడి రవి, ఖండ వల్లి మాణిక్యం, మస్తాన్, శ్రీనివాసరావు, శేఖర్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు ఘనసన్మానం

విశాలాంధ్ర - కాకినాడ : రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు క్యాంప్ కార్యాలయం నేడు 10 మంది పారిశుధ్య కార్మికులకు శాలువాలు కప్పి మిఠాయి బాక్సు ఇచ్చి ఘనంగా సన్మానం చేసారు. మేడే సందర్భంగా ఎంపీ సానా సతీష్ బాబు ఒక ప్రకటలో కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అందులో భాగంగా నాలాచట్టం రద్దు, ఉచిత ఇసుక, భవన నిర్మాణాలకు, లే అవుట్లకు అనుమతులు సరళతరం చేయడం వంటి నిర్ణయాలతో నిర్మాణ రంగంలో లక్షల మంది జీవితాలకు భద్రత కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణ మూర్తి, వెన్నపు చక్రధర్ రావు, నులుకుర్తి వెంకటేశ్వర రావు, బోళ్ల కృష్ణ మోహన్, చీకట్ల వెంకటేష్, సభ్యులు ముత్యాల అనిల్, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బండి నరేంద్ర, లాయర్ దుర్గా ప్రసాద్, బాబ్జి, నరాలశెట్టి సూరిబాబు, యాళ్ల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థికి కలెక్టర్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కరప : కరప మండలం అరట్లకట్ట గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న తోట లోకేష్ పదవ తరగతి పరీక్షలో కరప మండలంలో ప్రథమ స్థానంలో నిలవడంతో తోట లోకేష్ అతని తల్లిదండ్రులకు కలెక్టర్ షన్మోహన్ చేతుల మీదుగా పదివేల రూపాయలు బహుమతిని అందించారని ఎంఈఓ 2 పి సత్యనారాయణ తెలిపారు.

ఘనంగా మేడే

విశాలాంధ్ర- దేవరపల్లి : సీపీఐ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవరపల్లి మండలం చిన్నాయగూడెం లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించి పతాకాన్ని ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టేకుమూడి చక్రయ మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఆచంట సత్యనారాయణ, యేసురత్నం, సకినాల బాబి, రవితేజ, సునీల్, ఎస్.కె ఖాసీం, శ్రీను, చిన్నం చైతన్య. ఎస్ .వర్మ తదితరులు పాల్గొన్నారు.

సఖినేటిపల్లిలో ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర - రాజోలు : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం సఖినేటిపల్లి మండల వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. సీపీఐ మండల కార్యదర్శి గడ్డం ప్రభాకర్ అధ్యక్షతన గొంది సెంటర్‌లో స్మారక స్థూపం వద్ద కార్మిక జెండా ఆవిష్కరించారు. అనంతరం గొంది సెంటర్ నుండి ర్యాలీగా బయలు దేరి గొంది పంచాయతీ వద్ద కామ్రేడ్ దంతులూరి జగన్నాధరాజు విగ్రహానికి పూలమాల వేసి అయన చేసిన త్యాగాలను కొనియాడారు. శాంతి నగర్ స్థూపం వద్ద గ్రామ శాఖ అధ్యక్షులు దొండపాటి బానోజీ అధ్యక్షతన జరిగిన వేడుకలు కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లి బుజ్జి బాబు జెండా ఆవిష్కరణ చేసి మే డే ప్రాముఖ్యతను తెలియజేశారు. కేశవదాసుపాలెం సాయిబాబా గుడి సెంటర్ వద్ద సీనియర్ కామ్రేడ్ జంపన ప్రసాద్, కేశవదాసు పాలెం కల్వమొగ సెంటర్ వద్ద యూటీఏప్ నాయకులు మెడిది మోహన్, అంతేర్వేది కరలో ఎక్స్ మిలిటరీ, సీపీఐ నాయకులు చెల్లుబోయిన గంగిశెట్టి, దండుపుంత వద్ద కామ్రేడ్ చెల్లుబోయిన వెంకటశెట్టి, జంపన వారి పుంతలో వాకపల్లి చిట్టిబాబు, నల్లి మోహన్ రావు జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన తాతారావు, సొసైటీ అధ్యక్షులు తాడి వెంకటేశ్వర్లు, దొండపాటి నర్సింహ రావు, జంపన నాని, గెడ్డం రామారావు, కొల్లాబత్తుల సురేష్, గొల్లప్రసాద్ దొండపాటి చిట్టీరాజు, చంద్రమోహన్, బుగ్గి రవికుమార్, దొండపాటి నర్సింహారావు, తోటే జోషి రాజు, గేదెల తిరుపతి, ఐజియా, నల్లి టోనీబాబు, సహాదేవ్, తోట రాజు, చొప్పల బెన్నీ, సునీల్, తోటే సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రాజోలు : కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం కోసం మన రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని రాజోలు ఎమ్మెల్యే వరప్రసాద్ అన్నారు. రాజోలు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జరిగిన మేడే వేడుకలలో ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి అరుణ పతాకాన్ని ఆవిష్క రించి మాట్లాడారు. ఆర్‌టిసి కార్మికులకు ఇబ్బంది లేకుండా వారి సమస్యలను పరిష్కరి స్తానని, తాపిమేస్త్రిల సంక్షేమ బోర్డును పునరుద్దరించడానికి ముఖ్యమంత్రితో మాట్లా డి బోర్డు ఏర్పాటుకు కృషిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ రాజోలు నియోజక వర్గ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, ఆర్టీసీ ఎంప్లా యిస్ యూనియన్ నాయకులు ఎంఎస్‌ఆర్ మూర్తి, భూషణం, వాసు, నాయకులు సూరిశెట్టి. శ్రీనివాసరావు, స్వామి, బుజ్జి, త్రినాధ్ స్వామి పాల్గొన్నారు.

కార్మికుల భవిష్యత్తుపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర - పిఠాపురం : పట్టణంలోని స్థానిక ఆర్‌ఆర్ పార్క్ సమీపంలో మస్తర్ ఆఫీస్ వద్ద 139వ మేడే దినోత్సవం గురువారం ఏపి మున్సిపల్ కార్మిక సంఘం ఎఐటియుసి అనుబంధం పిఠాపురం శాఖ అధ్యక్షుడు బం గారు కన్నయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సాకా రామకృష్ణ, వివస్ రెడ్డి పాల్గొ న్నారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేసి తదుపరి 139వ మేడే దినోత్సవం సందర్భంగా కార్మికులను ఉద్దే శించి రామకృష్ణ, వివస్ మీడియాతో మాట్లాడుతూ ఎందరో పోరాట యోధుల రక్త తర్పణం ప్రాణాత్యాగమే 16 గంటల శ్రమదోపిడి నుండి విముక్తి పొంది ఎనిమిది గంటలకు అమలు తెచ్చారని ఆమహానియుల త్యాగాలు గుర్తుగా పండుగ దినమే ఈ మేడే అని విశిష్టతను కొనియాడారు. నేటి ప్రభుత్వాలు కార్మికులు హక్కులపై కాలరాయబడుతున్నాయని, ఇంకా అక్కడక్కడా శ్రమ దోపిడీ జరుగుతుందని, కార్మికులకు బెనిఫిట్స్ కలిగించ డంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని వారు అ న్నారు. ఇన్సూరెన్స్, ఈఐసి సౌకర్యాలు కల్పించడం లేద ని, తక్షణమే వీటి మీద దృష్టి పెట్టి అమలు చేయాలని వా రు డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయ కులు కండవల్లి సుబ్బారావు, చెక్కా అప్పలకొండ, చిటికెల దాసు, ముత్యాల వీరనాగు, ఇంటి అప్పలరాజు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటం

ఘనంగా వాడవాడలా మేడే ఉత్సవాలు

విశాలాంధ్ర - ఆలమూరు : మేడే పురస్కరించుకుని మండల కేంద్రమైన ఆలమూరు గ్రామంలో గురువారం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు జరిగాయి. అమర వీరుల స్థూపం వద్ద సీపీఐ జెండాను మండల కార్యదర్శి జె ఏసురాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులకోసం నిరంతరం పోరాడేది పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, నేడు మనం అనుభవించే హక్కుల పోరాటాల ద్వారా సాధించినవే అని, అలాంటి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు వి శ్యామ్ మాట్లాడుతూ కార్మిక హక్కులు కలరాస్తూ కేంద్ర ప్రభుత్వం విధానాలు ఉన్నాయని, పోరాడి సాధించుకున్న హక్కులు తుంగలో తొక్కి నిర్వీర్యం చేస్తున్నారని, పోరాటం తప్ప వేరే మార్గం లేదని అన్నారు. కొత్తపేట నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ పంచాయితీ కార్మికుల జీతాలు సకాలంలో విడుదల చేయాలని, కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, ఏఐటీయూసి నాయకులు,పంచాయితీ వర్కర్స్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రవి, రాము, వరలక్ష్మి, పద్మ, సహవాసరావ్, ఆనంద్ పాల్గొన్నారు.

యూ కొత్తపల్లి : కొత్తపల్లి మండలంలో గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కొత్తపల్లి మండల సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండలంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు. మండలంలోని కొత్తపల్లి తహశీల్దార్ కార్యాలయం, ఊర చెరువు సెంటర్‌లో జెండాను ఎగరవేశారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి ఉప్పాడ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కేంద్రం నుంచి సిపిఎం నాయకురాలు బేబీరాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండలం సీఐటీయూ అధ్యక్షులు కె నాగేశ్వరావు, సీఐటీయూ మండల కార్యదర్శి కెవివి సత్యనారాయణ, మండల సిపిఎం నాయకులు జి అప్పారెడ్డి, బిల్డింగ్ వర్కర్స్ మండల కార్యదర్శి సిహెచ్ సాంబశివ కుమార్, వివిఎస్ నారాయణ, సిహెచ్ చిన్ని, గంగబాబు, పి విజయ కుమార్, డి సోమ రాజు, ఏ సుబ్రహ్మణ్యం, ఏ వాసు, వి గంగాధర్, ఎం సుబ్రహ్మణ్యం, ఎం ఆశాజ్యోతి, డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే పురస్కరించుకొని సిపిఎం, సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు అనుబంధ క్వారీలారీ వర్కర్స్ యూనియన్ భవనం నుండి కార్మికులు ర్యాలీ నిర్వహించి ఏలేరు రిజర్వాయర్ కార్యాలయం వద్ద సీనియర్ సిఐటియు నేత ఎం అంజయ్య అరుణ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాకల పాటి సోమరాజు, సిఐటియు నాయకులు పిల్లా రాంబాబు, అంగన్వాడి నాయకులు కే సునీత, ఎన్ అమలావతి, పి సూరకర్తం, జె రాణి, పి దుర్గా, సూర్య కుమారి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు గంగాభవాని వివిధ సంఘాల నాయకులు రౌతు సత్యనారాయణ, మాసా రామారావు, పెద్దపాటి గురువయ్యమ్మ, గండి వెంకట్రావు ఉన్నారు.

కరప : కరప మండలంలో కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకుని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని మేడేను ఘనంగా జరుపుకున్నారు. కరప మండలం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, వివో ఏలు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొని కార్మిక అమరవీరులకు నివాళులర్పించారు. కరప తహశీల్దార్ కార్యాలయం వద్ద విప్లవ జెండాను ఎగురవేశారు. కరప కార్మిక భవనం వద్ద విప్లవ నినాదాలతో జెండాను జిల్లా ప్రజా సంఘాల నాయకురాలు సిహెచ్ రమణి, ఆవిష్కరించారు. మండల అంగన్వాడి సెక్టార్ లీడర్లు, పి వీరవేణి, ఎం వరలక్ష్మి, ఆర్ వెంకటలక్ష్మి, నక్క సత్తిబాబు, కసిలంక పండు, మండల సిఐటియు ఉపాధ్యక్షులు బి రాంప్రసాద్, సుబ్రహ్మణ్యం, స్వామి, సత్య, విజయ్ కుమారి, శివ దుర్గ పాల్గొన్నారు.

పి గన్నవరం : ముంగండ గ్రామంలో సిపిఐ గ్రామ ప్రధాన కార్యదర్శి విత్తనాల శ్రీనివాస్ (సింగన్న) ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామ ప్రధాన కార్యదర్శి సింగన్న జెండాను ఎగురవేసి ప్రతిజ్ఞ చేసారు. సర్పంచ్ కుసుమ చంద్రకళ వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిపి అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు లు మాట్లాడుతూ ప్రపంచమంతా ఐక్యంగా జరుపుకునే పండగ మేడే అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెచ్చెట్టి వెర్రియ్య పి. గన్నవరం మండల కార్యదర్శి తుమ్మలపల్లి చంద్రబాబు నేలపూడి రామకృష్ణ, తవిటికి నాగరాజు, కె ప్రసాద్, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పి గన్నవరం : మేడే సందర్భంగా పి గన్నవరంలో నిర్వహించిన "కొబ్బరి వలపు కార్మికులు" ప్రత్యేక కార్యక్రమంలో పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రమ దినోత్సవం మే డే సందర్భంగా కొబ్బరి తోటల్లో కష్టపడి పనిచేసే కార్మికులతో కలిసి మే డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి మాట్లాడుతూ శ్రమకు గౌరవం ఇవ్వాలని, కార్మికుల హక్కులు పరిరక్షించాలనే సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. "కార్మికుల అభివృద్ధే గ్రామీణాభివృద్ధికి పునాది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కొబ్బరి వలపు కార్మికులు, రైతులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్మికుల శ్రమకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా సత్కరించారు.

ముమ్మిడివరం : ముమ్మిడివరం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద గురువారం మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. సిపిఐ ప్రధాన కార్యదర్శి సీలం వెంకటేష్ ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం వద్ద పచ్చమట్ల సత్యనారాయణ రాజు సిపిఐ పతాకాన్ని కాన్ని ఆవిష్కరించారు. సిపిఐ సీనియర్ నాయకులు వనచర్ల విజయ కుమార్ ఏఐటియుసి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శీలం వెంకటేష్ మాట్లాడుతూ చికాగో అమరవీరుల త్యాగ ఫలితమే ఈ మేడే అన్నారు. మేడే విశిష్టతను ఆయన కార్మికులకు వివరించారు. అనంతరం రాజుపాలెంలో వనచర్ల సత్యనారాయణ, చిన్న సత్యనారాయణ స్థూపాల వద్ద పతాకావిష్కరణ చేశారు. టానే లంక, మట్టడి పాలెం ముమ్మిడివరం మున్సిపల్ కార్యాలయం వద్ద స్వీపర్స్ కాలనీలో వేడుకలనులను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొమ్మేటి వీరంశెట్టి, మనోహర్ పలివెల రాంబాబు, గంజా కృప వర్మ, బొమ్మ నాగమణి, పలివెల నాగలక్ష్మి, శీలం లోకేష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గోపాలపురం : సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఏ.ఎన్.వి. మహేష్ ఆధ్వర్యంలో గోపాలపురం మార్కెట్ యార్డు నందు మే డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోపిడీ చేసే బుజ్జువ ప్రభుత్వాలను నీలారించేందుకు కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని కోరారు. పనికి తగిన వేతనం చెల్లించకుండా చట్టాలను వారికి చుట్టాలుగా మల్చించుకుని శ్రమదోపిడి చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, బిల్డింగ్ వర్కర్లు, సివిల్ సప్లై హమాలీలు,, సీము వర్కర్లు, సిఐటియు నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని నినదించారు.

జగ్గంపేట : దేశంలో అన్ని రంగాల్లో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని ఐఎఫ్టియు జాతీయ కమిటీ సభ్యులు వి చిట్టిబాబు ఆరోపించారు. గురువారం జగ్గంపేట లో మే డే వేడుకలను నిర్వహించి, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జెండాను ఎగురవేశారు. ఆ సెంటర్ వద్ద విప్లవ గీతాలను ఆలపిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 139వ కార్మికుల దినోత్సవాన్ని జరుపుకోన్నామన్నారు. రోజు రోజుకు నిరుద్యోగ సమస్య పెరుగుతుందని, యువత పోరాటా లకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు, ఐఎఫ్టియు నాయకులు పాల్గొన్నారు.

దేవరపల్లి: ఎనిమిది గంటల పని విధానం కార్మిక చట్టాలను కాపాడుకోవడమే నేడు కార్మికుల ప్రధాన కర్తవ్యం సిఐటియు మండల కార్యదర్శి ఎస్ భగత్ అన్నారు ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ మే డే దేవరపల్లి మండలంలో నిర్వహించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు తగిన గుణపాఠం చెబుతామని అన్నారు నాలుగు లేబర్ కోడ్ల తో కార్మిక చట్టాలను కుదించటం దారుణం అన్నారు ఈ నెల 20న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు దేవరపల్లిలో సిఐటియు జెండాను మండల గౌరవ అధ్యక్షులు టి పి లక్ష్మీ ఎగరవేశారు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం వెంకట లక్ష్మి రైతు సంఘం నాయకులు ఉండవల కృష్ణారావు పిన్నమనేని సత్యనారాయణ ఆచంట సుభాష్ చంద్రబోస్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే రత్నాజీ గ్యాస్ యూనియన్ నాయకులు మరి రమేష్ భవన నిర్మాణ సంఘం నాయకులు ఆయనపర్తి శ్రీనివాసరావు గేలం సత్యనారాయణ ఆశ యూనియన్ నాయకులు టాక్సీ యూనియన్ నాయకులు రాజు ఆటో యూనియన్ నాయకులు జగతి రామకృష్ణ లారీ నాయకులు రాంబాబు శుభోదయ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. టాక్సీ యూనియన్ వద్ద జరిగిన కార్యక్ర మంలో సిఐటియు జెండాను ఎస్ భగత్ ఆవిష్కరించారు. దేవరపల్లి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు

కాజులూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని, పెట్టుబడుదారుల పక్షాన ఉండి కార్మికులను అణగదొక్కే చట్టాలు తీసుకొస్తున్నారని వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు డిమాండ్ చేశారు. బుధవారం కార్మికుల దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రమైన కాజులూరులో మేడే కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే విధానాలు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని, అందుచేత వీటన్నిటికీ వ్యతిరేకంగా కార్మిక వర్గం నిలబడాలని, ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే హర్తాల్ కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని కోరారు. అనంతరం ఎంపీడీవో ఆఫీస్ వద్ద సిఐటియు కార్మిక సంఘం జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పి సత్య దుర్గ, జి సత్యవేణి, వి చెన్న కేసరి పాల్గొన్నారు.

రాజోలు : రాజోలు నియోజకవర్గం వ్యాప్తంగా గురువారం సీపీఐ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మలికిపురం మండలం దిండి అమరవీరుల స్థూపంపై, శివకోడులాకు సెంటర్‌లో కుంత లేశ్వరి ఆటో యూనియన్ కార్యాలయం, రాజోలు ఏరీయా ఆసుపత్రి, తాటిపాక కార్మిక శక్తి పెయింటర్స్ యూనియన్ కార్యాలయం వద్ద అరుణ పతాకాలను సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. రామరాజులంకలో మాజీ సర్పంచ్ బొరుసు సుబ్బారావు, లక్కవరం గ్రామంలో పుల్లేల ఆనంద్, ఉంద్రు శ్రీను, మట్టా బాబు రావు, ఎం తాతారావు తదితరులు జెండాలు ఆవిష్కరించారు. దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆటో కార్మికుల పొట్టలు కొట్టకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి ఆలోచించాలని, అధికారులు వేధింపులను విడనాడాలని, సుంకాలను తగ్గించాలని, ఆటో వాలాలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దిండి గ్రామ సర్పంచ్ ముదునూరి శ్రీనివాస రాజు, దేవ సురేష్‌బాబు, సొసైటీ అధ్యక్షులు గొల్ల సుధాకర్, ఇంజేటి శ్యామ్ బాబు, చింతా సుబ్బారావు, దేవ నరేష్, బత్తుల రవిప్రసాద్, దేవ రాజబాబు, పెదిరెడ్డి రామారావు, ఏనుగుపల్లి నరసింహామూర్తి, దేవ రమేష్, రాపాక పేరయ్య, బందెల అప్పారావు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి : మండలంలోని దేవరపల్లి ఎర్నగూడెం త్యాజంపూడి దుద్దుకూరు పల్లంట్ల గౌరీపట్నం లక్ష్మీపురం గ్రామాల్లో సందర్భంగా పతాకాల ఆవిష్కరించి మేడే ప్రాధాన్యతను కార్మిక సంఘం నాయకులు వివరించారు. దేవరపల్లి మండలం దుద్దుకూరులో ప్రగతి శీల కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో మే డే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా మేడే పతాకాన్ని పీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మస్తాన్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ నాయకులు ఆకాష్ సత్యనారాయణ యూరాజు షఫీ ఏడు కొండలు లోడింగ్ ట్రాక్టర్ యూనియన్ నాయకులు కె కార్తీక్ రాజశేఖర్ సామ్యూల్ లారీ కార్మికులు పాల్గొన్నారు. అలాగే దేవరపల్లిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా పతాకాన్ని సిపిఎం నాయకులు పిన్నమనేని సత్యనారాయణ ఆవిష్కరించారు అలాగే సిఐటియు జెండాను సిఐటియు మండల కార్యదర్శి ఎస్ భగత్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉండపల్లి కృష్ణారావు కే రత్నాజీ యుటిఎఫ్ నాయకుల ఒనే శంకరుడు సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులను బలోపేతం చేయండి

ఎంఈఓ కృష్ణవేణి

విశాలాంధ్ర - కరప : కరప మండలం నడకుదురు మండల ప్రాథమిక పాఠశాల నందు పిల్లలకు వేసవి శిక్షణ తరగతులను నిర్వహించి పిల్లల్లో నైపుణ్యాలను వృద్ధి చెందేందుకు శిక్షణ ఇస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాకాడ వెంకటరమణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారిని కెబి కృష్ణవేణి, ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు వివిధ కృత్యాలను బోధించారు. నైతికత, గణితం, ఇంగ్లీష్, డ్రాయింగ్, కలరింగ్ వంటి వాటిపై పిల్లలకు అవగాహన కల్పించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అలీం, తదితరులు పాల్గొన్నారు.

విజయ స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలను అందుకోవాలి

-కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులతో సాధించిన విజయ స్ఫూర్తిని కొనసాగించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి స్టేట్, మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. గురువారం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో జిల్లా విద్యాశాఖ అధ్వర్యంలో మార్చి 2025 పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులు సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచిన భాష్యం హైస్కూల్ విద్యార్థిని యాళ్ల నేహాంజలి, మండల టాపర్లుగా నిలిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అతిథిగా హాజరై తమ ప్రతిభ, పట్టుదలలతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సాలువాలు కప్పి అభినందించి, 10 వేల రూపాయల నగదు, ప్రేరణాత్మక పుస్తకాలను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలలో పదవ తరగతి పరీక్ష ముఖ్యమైన తొలి అంకమని, పదవ తరగతిలో ఉత్తమ మార్కులతో సాధించిన విజయం జీవితంలో సమున్నత లక్ష్యాలను ఆత్మవిశ్వాసంతో అందుకోవడానికి తొలి మెట్టుగా నిలుస్తుందన్నారు. 600లకు 600 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్‌గా నిలిచిన యాళ్ల నేహాంజలిని, ఆమె తల్లిదండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, ఉన్నత విద్యలో మరింత రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ జె మనీషా, జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్, కాకినాడ, పెద్దాపురం, డిప్యూటీ డిఈఓలు ఎన్ వెంకటేశ్వరరావు, ఐ ప్రభాకరశర్మ, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ రాజశేఖర్, డిసిఈబి సెక్రెటరీ యం వెంకటేశ్వరరావు, యంఈఓలు, హెడ్మాస్టర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అమృత సరోవర్‌తో చెరువుల అభివృద్ధి



విశాలాంధ్ర - ఆలమూరు : అమృత సరోవర్ తో గ్రామీణ ప్రాంతాలలో చెరువులు అభివృద్ధి చెందుతున్నాయని గ్రామ సర్పంచ్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సంగీత సుభాష్ అన్నారు. ఈ పథకంలో భాగంగా 20 లక్షల రూపాయల నిధులతో మండలంలోని పినపళ్ళ గ్రామంలో ఏపీఓ అరుణ కుమారి ఆధ్వర్యంలో చెరువు పూడిక తీత పనులు మొదలుపెట్టారు. ఈ మేరకు గురువారం సర్పంచ్ సంగీత సుభాష్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అమృత్ సరోవర్ పథకం ద్వారా చెరువుల అభివృద్ధితో భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభిరామయ్య, వక్కపట్ల లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ యనమదల రాణి శ్రీనివాస్, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు నామాల సుబ్బారావు, జైతు ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా కాకినాడ ఆర్టీవో ఆఫీస్ ఆవరణలో మే డే 139వ ఉత్సవాలు భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సిపిఐ కాకినాడ జిల్లా సమితి సభ్యులు కొమ్మర్తి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా కొమ్మర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ చికాగో అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమ పోరాటాలను కార్మికుల ఐక్యతతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అని నిర్ణయించు కుని అమెరికాలోని చికాగో నగరంలో పురవీధులలో లక్షలాది మంది కార్మికులతో ర్యాలీలు, ప్రదర్శనలు సభలను ఏర్పాటు చేశారు, ఈ నేపథ్యంలో యాజ మాన్యం పోలీసుల అండదండలతో కార్మిక ఉద్య మాన్ని అణిచివేయాలని కుట్రలు కుతంత్రాలు పాల్పడిన యాజమాన్యం. మరో కపక్క కార్మిక ఉద్య మం ఎగిసిపడుతూ లాఠీలను లెక్క చేయకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు కాల్పులు జరుపగా కార్మి కుల ప్రాణాలు అర్పించడం కాల్పుల్లో కార్మికులు చని పోవ డం నగరమంతా రక్తం చిందిరోడ్లంత రక్తంతో ఆవరించి ఉన్నది. అమరుల చిందిన రక్తంతో నింపిన జెండానే ఎర్రజెండా అని ఇప్పటికీ 139వ మేడే ఉత్స వాలను జరుపుకొన్నారు. ఈనాడు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక 44 లేబర్ చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా వాటిని నాలుగు లేబర్ కోడులుగా కుదించారని కార్మిక వ్యతిరేక విధానాలకు అవలం బిస్తున్న కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ మధు, బి బంగారయ్య, పిల్లి శివ, ఎస్ భాస్కర్ రావు, షబీర్, కె రవి, కె వినయ్, చిన్ని, ఎస్ సత్తిబాబు పాల్గొన్నారు.

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే

విశాలాంధ్ర - కాకినాడ : 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా రామచంద్రపురంలో ఏఐటియాసి ఆధ్వర్యంలో లారీ మోటర్ యూనియన్ దగ్గర ఏఐటీయూసీ పతాకాన్ని డాక్టర్ సి స్టాలిన్ ఆవిష్కరించారు, మున్సిపల్ కార్మికుల కాలనీ రెల్లి వీధిలో ఏఐటియూసి పతాకాన్ని పట్టణ అధ్యక్షులు వి గోపాలరావు ఆవిష్కరించారు, స్థానిక బీర్ ఫ్యాక్టరీ దగ్గర ఏఐటీయూసీ పతాకాన్ని ఆ యూనియన్ సీనియర్ సభ్యులు ఎన్ శ్రీను ఆవిష్కరించారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ దగ్గర ఏఐటీయూసీ పతాకాన్ని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి సత్తిబాబు ఆవిష్కరించారు, స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బండి సత్యనారాయణ పతాకాన్ని ఆవిష్కరించారు, డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనంలో ఏఐటీయూసీ పతాకాన్ని పట్టణ కార్యదర్శి గొరుపర్తి రాజు ఆవిష్కరించారు. ఆ సందర్భాల్లో సి స్టాలిన్, వి గోపాలరావు, పి రాము, జి రాము తదితరులు మాట్లాడుతూ ప్రపంచంలో దేశంలో పెరిగిపోతున్న పెట్టుబడిదారీ వర్గాల ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులందరూ తిప్పుకొట్టాలని అన్నారు. కార్మికులందరూ ఐకమత్యంతో ఉండాలని ఐకమత్యం మన బలమని అన్నారు. అందుచేత ఏ దేశంలో ఉన్న కార్మిక సమస్యలన్నీ ఒకటే అని వాటిని పరిష్కారానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు ఏకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయం నుంచి ప్రజానాట్యమండలి దళం కూడా ఉండి అటు నాయకులను ఇటు కార్మికులను ఉత్సాహబరుస్తూ ఉద్యమ స్ఫూర్తితో అనేక గేయాలు ఆలాపించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు ఎం ప్రమానందం, ఎస్ శారదా దేవి, కే చంద్రరావు, గోవిందరావు, వి రాంబాబు, సరోజ. లారీమోటార్ యూనియన్ నాయకులు జి చక్రవర్తి, టి శ్రీనివాసరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వడ్డాది రాజు, ఏ మాచవరం, మీసాల గోపి, వడ్డాది తిరుమల్ రావు, సింగంపిల్లి అనిల్, ఎస్ సుధా, ముత్యాల సుజాత, బీర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు తోట సూరిబాబు, కే వరప్రసాద్, ఎం నాగేశ్వరావు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిఎం రావు, సిహెచ్ నాగరాజు, గన్నయ్య అధిక సంఖ్యలో మహిళా కార్మికులు మరియు కార్మిక సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

రావులపాలెంలో ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెంలో మే డే సందర్భంగా కార్మికుల ఐక్యతకు మద్దతుగా ఘనంగా మేడే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికుల హక్కులు, వేతన భద్రతలు, పనిబంధనలు వంటి అంశాలపై స్పష్టమైన చర్చలు జరగాయి. "శ్రమే శక్తి", "కార్మికులకే గౌరవం" అనే నినాదాలతో ర్యాలీలు ఊగిపోయాయి. మహిళా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహాన్ని పెంచారు. యువ కార్మికుల ఉత్సాహం ఈ వేడుకలకు కొత్త ఉజ్వలత తీసుకువచ్చింది. మండల కార్యదర్శి సీపీఐ రామిరెడ్డి శ్రమకు గౌరవం తెలుపుతూ ప్రసంగించారు. మహిళ మండల అధ్యక్షురాలు కర్రి రోజా, మహిళ మండల నాయకురాలు అల్లుగోరి సత్యవతి కూడా పాల్గొని మహిళా కార్మికుల పాత్రపై విలువైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రభుత్వం శ్రామిక చట్టాలను సమీక్షించి, వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఓ కార్యాచరణ రూపకల్పనపై చర్చించారు. కార్మికుల జీవితం మెరుగుపడాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు. వృత్తిపరంగా ఎదురయ్యే అవమానాలను తట్టుకునే శక్తి శ్రమజీవులకే ఉందేదని పేర్కొన్నారు. శ్రమించేవారిని గౌరవించే సమాజం

మాత్రమే పురోగతిచెందుతుందని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు, యువత, సంఘ నాయకులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచాయి. అతిథులు కార్మికుల సేవలను ప్రశంసించారు. కార్యక్రమం అంతా శ్రమకు గౌరవం, ఐక్యతకు గుర్తుగా సాగింది. ఈ మే డే వేడుకలు కార్మికుల మధ్య నూతన స్ఫూర్తిని నింపాయి. చివరికి కార్మికుల ఐక్యతే మార్పుకు నాంది అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది .

నీట్ పరీక్షకు కట్టుదిట్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : నీట్ 2025 (నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షలు అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రాలోకి అనుమతించ రాదని జిల్లా కలెక్టర్ ప్రశాంతి స్పష్టం చేశారు.శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తో కలిసి పరీక్ష కేంద్రాల ఏర్పాటు పై సమన్వయ శాఖల అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, తూర్పు గోదావరి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఆటంకం లేకుండా "నీట్ 2025" ఎంట్రెన్స్ టెస్టు నిర్వహించాల్సి ఉందన్నారు. మే 4 వ తేదీన ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ముందుగా పరీక్షా కేంద్రంలోకి రావాలని కోరారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాలు రవాణా చేసే సమయంలో తగిన బందోబస్త్ నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం కల్పించాల్సి ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలయ్యే విధంగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. నీట్ పరీక్షలు నిర్వహించే పరీక్ష కేంద్రాల వద్ద మే నెల మూడు, నాలుగు తేదీల్లో ఇంటర్నెట్, జిరాక్స్ షాపులు మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలని జేసీ చిన్నరాముడు తెలియచేశారు. ఈ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కేంద్రీయ విద్యాలయ జి. విజయలక్ష్మి, అదనపు ఎస్పీ సుబ్బరాజు, డివిజన్ మండల అధికారులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో ... కార్మికహక్కుల పరిరక్షణకు పోరాడాలి

ఏఐటీయూసీ నేతల పిలుపు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : కార్మిక హక్కులనుకార్మిక చట్టాలను పరిరక్షించుకునేందుకు మేడే పోరాట స్ఫూర్తితో కార్మికవర్గం సమరశీల ఉద్యమాలను కొనసాగించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ పిలుపు ఇచ్చారు. మేడే సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గురువారం వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మందిరంలో జరిగిన బహిరంగసభలో డి .సోమసుందర్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. సభకు ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షత వహించారు. డి.సోమసుందర్ మాట్లాడుతూ ఎనిమిదిగంటల పనిదినం కోసం నూట ముప్పై తొమ్మిదేళ్ళ క్రితం చికాగో కార్మికులు సాగించిన పోరాటం , చేసిన త్యాగం స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు సంఘటితం అయ్యారని, అనేక హక్కులు సాధించుకున్నారని తెలిపారు. అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ కనీసవేతనం రూ.36 వేలు ఇవ్వాలన్న ఏఐటీయూసీ వాదనను వ్యాప్తిలోకి తీసుకువెళ్లాలన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తామన్న కూటమి హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఏరియా కమిటీ కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ రద్దయిన 28 కార్మికచట్టాలను పునరుద్ధరించాలని, కనీసవేతనం 36 వేలు ఇవ్వాలని, ప్రైవేటీకరణ విధానాలను విడనాడాలని కోరుతూ మే 20 వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల తోనే తాడేపల్లిగూడెం కార్మికోద్యమం పుట్టిందని , ఒకప్పుడు అంటరాని వారిగా చూడబడిన పారిశుద్ధ్య కార్మికులకు సమాజంలో గౌరవం, గుర్తింపు తెచ్చింది ఏఐటీయూసీ సంఘమేనని గుర్తు చేశారు. జిల్లా వ్యవసాయ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు కార్మిక హక్కులను హరిస్తున్నాయన్నారు. ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీత భత్యాలు, పి.ఎఫ్.సమస్యలు పరిష్కారం కావడంలేదని అన్నారు. జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ జరిగేవరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు. భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోడె సాయి బాలాజీ, ఏరియా కార్యదర్శి అత్తిలి బాబీ, సీనియర్ నాయకులు రాజా వెంకట్రావు , ఏరియా కమిటీ సహాయ కార్యదర్శి ఇనకోటి వెంకటరావు, బ్యాంక్ ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ ప్రతినిధి లింగంపల్లి గాంధీ, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కొడమంచిలి చంద్రరావు, మార్కెట్ యార్డు హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు మేళం నాగరాజు, గోదావరి గ్రామీణ భవననిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు గంధం సత్యనారాయణ, కోశాధికారి కంకిపాటి రాజు, ఎల్ అగ్రహారం యూనియన్ అధ్యక్షుడు దెయ్యం పాండురంగరావు, ఆరుగోలను విజయదుర్గా భవననిర్మాణ యూనియన్ అధ్యక్షుడు నూకల సత్యనారాయణ, ఎస్. డబ్ల్యు.సి. గోడౌన్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాదాసు సత్యనారాయణ, సి. డబ్ల్యు.సి గోడౌన్ యూనియన్ నాయకులు తాడేపల్లి వెంకటేష్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు తాడేపల్లి గాంధీ , సుబ్బరాజు, తదితరులు మాట్లాడారు.

స్థానిక న్యాయసేవాధికార సంస్థ తరపున న్యాయవాదులు దూలం విజయ్ కుమార్, మాకా సత్యనారాయణ ఏఐటీయూసీ మేడే సభకు హాజరై కార్మిక సమస్యలు, ప్రమాద బీమా కేసులు, ఇతర వివాదాలు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సులభంగా అందుబాటులోనే పరిష్కరించుకోవచ్చని కార్మికులకు వివరించారు.

భారీ ర్యాలీ: మేడే సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు సెంటర్ ఎస్.వి. రంగారావు విగ్రహం ముందు నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. హౌసింగ్ బోర్డు సెంటర్ , గొల్లగూడెం, ఆర్టీసీ కాంప్లెక్స్, తాలూకా ఆఫీస్ సెంటర్, ఎన్టీఆర్ సర్కిల్ , ఓవర్ బ్రిడ్జి మీదుగా ఏలూరు రోడ్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మందిరం వరకూ ర్యాలీ కొనసాగింది. మున్సిపల్, ఏరియా ఆస్పత్రి కాంట్రాక్టు , ఆర్టీసీ కార్మికులు, మార్కెట్ యార్డు, సి. డబ్ల్యు.సి. , ఎస్. డబ్ల్యు.సి. గోడౌన్ జట్లు కార్మికులు, పట్టణం, పరిసర గ్రామాలనుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భవన నిర్మాణ కార్మికులు,

గ్రామ పంచాయతీ కార్మికులు, అనుబంధం మినీ ట్రక్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్మికులు ర్యాలీలో పాల్గొన్నారు.

తణుకు: ఉత్పత్తి కారకులు, సంపద సృష్టి కర్తలైన కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలని ఏఐటీయూసీ నేత స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ శ్రీ అక్కమాంబ టెక్స్ టైల్స్ అధ్యక్షులు డివివియస్ వర్మ అన్నారు. మేడే సందర్భంగా గురువారం తణుకు అక్కమాంబ టెక్స్ టైల్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన మేడే సభకు వర్మ అధ్యక్షత వహించి మాట్లాడారు. తొలుత కార్మికనేత కలిదిండి భీమరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకం కండి అంటూ కోల్పోతున్న హక్కుల సాధనకు కారల్ మార్క్స్ ఇచ్చిన నినాదంతో ప్రపంచంలోని కార్మిక వర్గమంతా సంఘటితమై శ్రమదోపిడీకి వ్యతిరేకంగా నిర్ణీత పనిగంటలు పోరాడి సాధించుకున్నారన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు, యూనియన్ కార్యదర్శి అనంత త్రివిక్రమ్, ఉపాధ్యక్షులు దేవ పెద్దిరాజు, పి. దత్తాత్రేయ ప్రసాద్, కోశాధికారి ఎ. గోపాలకృష్ణ తదితరులు మాట్లాడారు.

జంగారెడ్డిగూడెం: కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దామని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. 139వ మే డే సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణంలోని పలు సెంటర్లలో, సిపిఐ ఏఐటియుసి అనుబంధ ప్రజాసంఘాలు కార్యాలయాల వద్ద అరుణ పతాకాలను ఆవిష్కరించారు.సిపిఐ జంగారెడ్డిగూడెం మండల సమితి కార్యాలయం వద్ద సిపిఐ మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు, పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు కూనపాముల విగ్నేష్, మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కమిషనర్ వెంకటరమణ, సంత మార్కెట్ వద్ద ఉన్న మున్సిపల్ కార్మికుల విశ్రాంతి ప్రాంతం దగ్గర జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షుడు కంతేటి వెంకట్రావు, ఏరియా హాస్పిటల్ వద్ద ఆర్ ఎం ఓ రాం బాబు , ఆర్టీసీ బస్ స్టేషన్ వద్ద ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నూలి సత్యనారాయణ, ఇంద్రజిత్తుగుప్తా నగర్ వద్ద బత్తిన పెద్ద అప్పలరాజు, గరుడపక్షి నగర్ లో చిలంతరాజుల శ్రీను,మేడే పతాకాలు ఎగరవేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగిన సభలో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణ మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్క రించేందుకు తను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని కార్మికు లకు హామీ ఇచ్చారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) జిల్లా అధ్యక్షులు కూనపాముల విగ్నేష్ మాట్లాడుతూ చికాగో అమరుల స్ఫూర్తితో నేటి పాలకుల పై పోరాటాలకు కార్మికలోకం సిద్ధంగా ఉండాలని అన్నారు. సీపీఐ మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు మాట్లాడుతూ అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. ఈ కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ చట్టాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ మండల కార్యదర్శి కుంచె వసంతరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతోపాటు సంస్కరణలు పేరుతో ఉద్యోగులను, కార్మికులను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారని, ప్రభుత్వాల దుశ్చర్యలను కార్మికువర్గ పోరాటంతో ఎదిరించి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. మున్సిపల్ వర్కర్స్ ఇంజనీరింగ్ విభాగం సెక్రటరీ నిమ్మల సుబ్బారావు, ముత్యాలరావు ,దోసూరు నాగరాజు ,అప్పలస్వామి ,బాలు, ప్రసాదు, లక్ష్మణ్, పారిశుద్య విభాగం కార్యదర్శి బొక్కా శ్రీను, కొత్తూరి నాగేశ్వరావు, కొత్తూరి శ్రీను, కొత్తూరి ఏమిలేశ్వరావు ఇంగుర్తి నాగరాజు, ఎడ్లపల్లి ప్రసాద్, రాజేంద్ర, అల్లే శ్రీను, ముప్పిడి సురేష్, ఆర్.టి.సి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రంగనాయకులు, డిపో సెక్రటరీ సత్యనారాయణ సిపిఐ మండల నాయకులు చందా త్రిమూర్తులు, పోతన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ : కార్మికుల దినోత్సవం మేడే సందర్భం గా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు గురువారం జరిగాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శితోకల ప్రసాద్ తెలియ జేశారు. కాకినాడలో స్థానిక వీర్ కమల్ థియేటర్ వద్ద ఏఐటియుసి నగర కార్యదర్శి టి అన్నవరం అధ్యక్షతన భవన నిర్మాణ కార్మిక సం ఘాలు, మున్సి పల్ వర్కర్స్ ఆధ్వ ర్యంలో జెండా ఆవిష్కరణలు ఘనంగా జరి గింది. ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధా న కార్యదర్శి తోకల ప్రసాద్ ఆవిష్క రణ చేశారు. ఎస్ అచ్యుతాపురం అంబేద్కర్ స్టాచ్యువద్ద న్యాయవాది టీ. ముస లయ్య (ముఖేష్) కార్మికుల జండాను ఆవిష్కరణ చేశారు. ప్రభుత్వ సామాన్య ఆస్పత్రిలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూని యన్ బ్రాంచ్ అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు బి స్వామి బాబు, కే మోహన్ రావుల ఆధ్వర్యంలో జరిగిన మేడే ఆవి ష్కరణ జెండాను ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కీర్ల కృష్ణారావు ఆవిష్కరణ చేశారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఒ ఎంప్లాయిస్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు: రామయ్య, అనిల్, ఆధ్వ ర్యంలో జరిగిన జెండాను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆవిష్కరించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ,ప్రధాన కార్యద ర్శులు: బొబ్బిలి శ్రీనివాసరావు, తుపాకుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన జెండాను ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్య క్షులు కిర్ల కృష్ణారావు ఆవిష్కరణ చేశారు. ఏపీఎస్పీ రాయుడు పాలెంలో ది. కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణను ఏఐటి యుసి నగర కార్యదర్శి టి అన్నవరం ఆవిష్కరణ చేశారు. శారదా దేవి గుడి వద్ద నున్న ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూని యన్ అధ్యక్షులు శ్రీనివాస్ శేఖర్ అధ్యక్షతన జరిగిన జెండాను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మి కుల పట్ల చిత్తశుద్ధి ఉంటే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేత నాలు 35 వేల రూపాయలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికుల శ్రమకు తగిన ఫలితంగా వేతనం మంజూరు కై కార్మి కులు పోరాటాలకు సిద్ధం కావాలని, పోరాడితే పోయేదేమీ లేదని బానిస సంకెళ్ల తప్పని వారు పిలుపునిచ్చారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ప్రదర్శన ప్రారంభమై ఆనందభారతి గ్రౌండ్, రామ కృష్ణారావు పేట, హీరో హెూండా షోరూం, మెయిన్ రోడ్, ఎల్ఐసి, కల్పనా సెంటర్ మీదుగా కార్యాలయం వరకు భారీ ప్రదర్శన జరిగింది. ఏఐటియుసి ఆధ్వర్యంలో నడకుదురు, తిమ్మాపురం, వాకలపూడి, జన చైతన్య లేఔట్, సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, గొల్లప్రోలు తదితర ప్రాంతాల్లో జండా ఆవిష్కరణ ఘనంగా జరిగాయని ప్రసాద్ అన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం అన్నిచోట్ల మేడే కేకులను కట్ చేస్తూ కార్మికులకు తినిపిస్తూ స్వీట్లు పంపిణీ చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజేష్, బొబ్బిలి సత్యనారాయణ, వనచర్ల వీరభద్రరావు ,ఈశ్వరరావు, శ్రీను, జన పల్లి అప్పన్న, సత్యనారాయణ, మధు, జాన్ బాబు, శంకర్, కుమార్, ఏసు పాల్గొన్నారు.

అమలాపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు ఆయన కూడా కాకీ షర్టు ధరించి కార్మికుల్లో కలిసి పోయి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం కార్మిక పక్షపాతి. మీరు కుల, మత, ప్రాంతీయ విభేదాలు లేకుం డా ఐక్యంగా పెద్దాయన సత్తిబాబు సహకారంతో ముం దుకు సాగాలని హితవు పలికారు. కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆటో యూని యన్ జిల్లా కమిటీ వారు మా ఆటో కార్మికులకు కార్యాల యం కొరకు స్థలం మంజూరు చేయాలని కోరారు. దానికి ఎమ్మెల్యే వెంటనే స్పందించి స్థలంతో పాటు 10 లక్షలు నిర్మాణానికి సహాయం చేస్తానని వాగ్దానం చేశారు. మేడే సభ అమలాపురం ప్రెస్ క్లబ్‌లో ఏఐటీయూసీ జిల్లా కన్వీ నర్ వాసం శెట్టి సత్తిరాజు అధ్యక్షతన జరిగింది. అఖిల పక్షం కకాఏర్పాటు చేసి కులగణనం చేబటాలని కేంద్ర మంత్రికి మేడే సభ విజ్ఞప్తి చేసింది. ఈ సభా వేదిక పైన ఆంధ్ర ఆటోవాలా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊటాల వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు బొలిశెట్టి గౌరీ శంకర్, అమలాపురం మండలం రూరల్ అధ్యక్షుడు గుత్తులం మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి సుబ్బారావు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పితాని వెంకటరమణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యన్ శ్రీనివాస్, దళిత కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి వి శ్రీనివాస్, మేడే అరుణ పతాకావిష్కరణలు కామ్రేడ్! చింతపల్లి కృష్ణ మూర్తి స్మారక స్థూపం వద్ద అరుణ పతాకావిష్కరణ జట్లు లేబర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కురస నాగేశ్వరరావు, దుర్గా హనుమాన్ సెంటర్‌లో ఆంధ్రా ఆటోవాలా డివిజన్ కార్యదర్శి బొక్క నాని, ఇజ లైసెన్స్ కలసిలు ఆంజనేయులు, ఆర్టీసీ బస్టాండ్ యూనిట్‌లో కాళ్ల భీమరాజు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ పతాకావిష్కరణ డిపో కార్యదర్శి సుందర్నీడి, వెంకట గణేష్, చిన్న వంతెన సెంటర్ డివిజన్ అధ్యక్షులు బొలిశెట్టి గౌరీ శంకర్, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మ కాయల శ్రీనివాస రావు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూని యన్ పితాని వెంకట్ రమణ, సుందర్నీడి వెంకట గణేష్, జడ్పీ హైస్కూల్ సెంటర్ రాయడ శ్రీనివాసరావు, శ్రీరాంపురం దొమ్మేటినల్ల వంతెన వై జంక్షన్ పరుచూరి చిన్న, అల్లవరం మండలం అధ్యక్షులు ఎస్‌కేబిఆర్ కాలేజ్ వాసంశెట్టి శ్రీనివాసరావు, వడ్డుగూడెం డివిజన్ ఫైనాన్స్ సెక్రటరీ బోమ్మి ఫణీంద్ర, ఉప్పలగుప్తం మండలం తీర్మానాలు రిజర్వ్ బ్యాంక్ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రంతో కరెన్సీ నోట్లు విడుదల చేయాలని సమావేశం తీర్మానించింది. ఈనెల 5వ తేదీ కనీస వేతనాలు 35000 ఉండాలని అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలని, ఎనిమిదో పే కమిషన్ వెంటనే వెయ్యాలని ఆంధ్రప్రదేశ్లో కనీస వేతనాల అమ్ములు బోర్డు పని విధానం మెరుగుపరచాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోటం ప్రభుత్వం ఇస్తున్న 15000 వెంటనే అందించాలని, నిరుపేదలకు పట్టణంలో రెండు సెంట్లు పల్లెలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు వెంటనే చేయాలని సమావేశం తీర్మానించింది.

వేసవిలో తాగునీరు అందించేందుకు చర్యలు

విశాలాంధ్ర - కాజులూరు : కాకినాడ జిల్లా కాజులూరు మండలంలోని ఏ గ్రామంలో కూడా తాగునీరు కొరత రాని వ్వమని ఎంపీడీవో జే రాంబాబు తెలిపారు. బుధవారం మండలంలోని దుగ్గుదురు కుయ్యేరు కోలంక పల్లిపాలెం గ్రామాల్లో ఎంపీడీవో రాంబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ వేసవిలో తాగునీరు ఇబ్బందులు ఉన్నప్పటికీ, పూర్తి స్థాయిలో ప్రజలకు తాగునీరు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నా మన్నారు. పశువులకు తాగునీరు ఇబ్బందులు తలెత్తకుండా నీటి తొట్టెలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నమని, గ్రామంలో ముఖ్యమైన ప్రాంతాలు గుర్తించినట్లయితే ఆరు అడుగు వెడల్పు, 15 అడుగుల పొడుగుతో, నీటి తోట్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, రైతులు తమ ప్రాంతంలో అవసరమైతే స్థానిక పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు పోతు వెంకటలక్ష్మి, వడ్డపాటి భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శులు అనంతలక్ష్మి, రాజ్ కుమార్, ఉపాధి హామీ ఇంజనీర్ రాజేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మల్లేపల్లిలో భవన నిర్మాణ కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 139వ మేడే కార్యక్రమాలు మల్లేపల్లి భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు చెల్లూరి శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యి జెండాను ఆవిష్కరించారు. అక్కిరెడ్డి సత్తిబాబు, ఉనమట్ల వెంకటేశులు, వల్లభ శెట్టి చిన్న సత్తిబాబు, కర్రి ఏసుబాబు, నువ్వుల సత్తిబాబు, తెమ్మనబోయిని వెంకటరమణ, గుండు సత్తిబాబు, నీలం సత్తిబాబు అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

అమలాపురం బైపాస్ ఇంద్ర ఏసీ నూతన సర్వీసు ప్రారంభం

విశాలాంధ్ర-కోనసీమ: ప్రయాణికుల సౌకర్యార్థం అమలాపురం డిపో నుంచి విజయవాడ 3-స్టాప్ బైపాస్ నూతన ఇంద్ర ఏ.సి సర్వీసు వయా నడిపూడి, ముక్కామల మీదుగా కొత్తపేట, రావులపాలెం, తణుకు బైపాస్ 3 పరిమిత స్టేజిలతో ప్రయాణ సమయం తగ్గించి నూతనంగా ఇంద్ర సర్వీసును గురువారం అమలాపురం బస్ డిపో ప్రాంగణంలో ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు జెండా ఊపి ప్రారంభించారు. కోనసీమ జిల్లా ప్రజారవాణాధికారి రాఘవ కుమార్ మాట్లాడుతూ ఈ సర్వీసు అమలాపురంలో ఉ.05:30 గం.లకు బయలుదేరి తిరిగి విజయవాడ నందు సా.05:15 గం.లకు బయలుదేరి అమలాపురం చేరునని, ఉద్యోగులు మరియు విద్యార్థులకు ఈ సర్వీస్ అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. ఈ 3 స్టాప్ సర్వీస్కు అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం 2511 & 2602 సర్వీసు నెంబర్లతో ఆన్లైన్లో అందుబాటులో ఉంచామని, ప్రయాణికులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణమూర్తి తెలిపారు. కూటమి ప్రభుత్వ నాయకులు, అమలాపురం డిపో సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎక్కువ పంట పండించటం నేరమా?

- రైతుల కష్టాన్ని దోచుకుంటు న్నారు
- ధాన్యాన్ని కొనలేమని మంత్రి చెప్పడం విడ్డురం గా ఉంది
- కొవ్వూరు వై.సి.పి సమన్వయ కర్త తలారి

విశాలాంధ్ర-తాళ్లపూడి : ధాన్యాగారాలు అయిన తూర్పు పచ్చిమ గోదావరి జిల్లాల వరి పండించే రైతులకు రైతులకు ఎన్డీయే కూటమి తీరని అన్యాయం చేస్తోందని, ఎక్కువ ధాన్యం పండించటం రైతు చేసిన నేరమా? పండించిన ధాన్యం మొత్తం ప్రభుత్వం కొనలేమని భాద్యత కలిగిన మంత్రి నాదెండ్ల చెప్పటం హాస్యాస్పదంగా ఉందని, తక్షణం రైతు పండించిన ధాన్యాన్ని మొత్తం ప్రభుత్వమే కొనాలని కొవ్వూరు నియోజకవర్గ వై.సి.పి సమన్వయ కర్త తలారి వెంకట్రావు డిమాండ్ చేశారు. ఆయన గురువారం సాయంత్రం తాళ్లపూడి మండలం లోని గజ్జరం, అన్నదేవరపేట గ్రామాల్లో రైతుల పరిస్థితి ని పరిశీలించేందుకు విచ్చేసారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయటం లేదన్న విషయం పై తీవ్రంగా స్పందించారు. నియోజకవర్గంలో పండిన పంటలో 40 శాతం ధాన్యం మాత్రమే రైస్ మిల్లులకు వెళ్లాయని మిగిలిన ధాన్యం రైతుల వద్దనే ఉందన్నారు. తమ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా పండిన ప్రతి గింజను కొన్నామని, రైతుకు భరోసా కల్పించిన ప్రభుత్వం తమదేనని, మిగిలిన ధాన్యాన్ని కూడా కొని రైతును ఆదుకోవాలని ఆయన అన్నారు. ఆయన వెంట మండల వైకాపా నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, కొలిశెట్టి నాగేశ్వరరావు, పోసిన శ్రీ కృష్ణదేవరాయలు, అన్నదేవరపేట, తాళ్లపూడి కి చెందిన నాయకులు వున్నారు.

అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్యకుమారి

విశాలాంధ్ర-భీమవరం: గురువారం భీమవరం మండలం చినఅమీరం సెంటర్ -3 అంగన్వాడి కేంద్రాన్ని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ సెక్రెటరీ, పశ్చిమగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి ఆకస్మికంగా సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలతో ముచ్చటించారు. వారి పేర్లను అడిగి తెలుసుకొని పాటలు పాడించి సరదాగా గడిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు నేర్పిస్తున్న విద్యా బోధనలు పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల హాజరు పట్టి పరిశీలించారు.15 మంది పిల్లలకు 9 మంది ఉండటం గమనించి పిల్లలందరినీ తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంకు పంపేలా తల్లులను ప్రోత్సహించాలన్నారు. వారికి అందిస్తున్న ఆహారం మెనూ, ఆరోగ్య వివరాలను రిజిస్టర్ పరిశీలించి పిల్లలు బరువు, ఎత్తును స్వయంగా పరిశీలించారు. చిన్నారుల పోషణ యాప్లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను, పరిసరాలను పరిశీలించి ఖాళీగా ఉన్న స్థలంలో ఆకు కూరలు పండించి ఆకుకూరలను వండి పిల్లలకు పెట్టాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటించాలన్నారు. చిన్నారులను మంచిగా చూసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు. సందర్శనలో సిడిపిఓ టి.కె.వి సూర్యకాంతం, ఆయాలు ఉన్నారు.

విద్యుదాఘాతానికి యువకుడి మృతి

విశాలాంధ్ర - గోపాలపురం : చేపల చెరువుల వద్ద పనిచేస్తున్న సందర్భంలో విద్యుదాఘాతానికి గురై ప్రమాదవశాత్తు ఒక యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుంకవల్లి భగవాన్ దాస్కు చెందిన వెంకటేశ్వర ఆక్వా ఫామ్ లో చాపల చెరువుల నిర్వహణలో భాగంగా విజయనగరాన్ని జిల్లాకి చెందిన ప్రశాంత్ అనే 21 సంవత్సరాల యువకుడు పనిచేస్తున్నట్లు అక్కడి పనిచేస్తున్న కార్మికులు తెలిపారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్దకు పంచనామి మొత్తం తీసుకుని రావడం జరిగిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపారు. మృతికిగలకారణాన్ని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

పి గన్నవరం వైసిపి కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్

విశాలాంధ్ర - పి గన్నవరం : రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని పి గన్నవరం వైసిపి ఇన్చార్జ్ గన్నవరపు శ్రీనివాస రావు అన్నారు. నియోజకవర్గంలో 60 వేల మెట్రిక్ టన్నులు. ఉండగా కేవలం 35 శాతం, కొనుగోలు చేయడం శోచనీయమని, ఎద్దేవా చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో నేరుగా రైతుల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేసేవారు. కానీ ఈ కూటమి ప్రభుత్వంలో అధికారులు మాత్రం రూమ్లో ఫ్యాన్ కింద కూర్చొని లెక్కలు కడుతున్నారన్నారు. గ్రామాల్లో దళారులను తయారుచేసి రైతుల దగ్గర బేరాలు ఆడుతున్నారు. ప్రతి ఒక్క రైతు దగ్గర ధాన్యం కొనుగోలు చేసే వరకు మా వైసిపి ప్రభుత్వం ఉద్యమిస్తుందని గన్నవరపు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి, మండల పార్టీ అధ్యక్షులు నక్కా వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి బూడిద వరలక్ష్మి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, మాజీ కో ఆర్డినేటర్ మందపాటి కిరణ్ కుమార్, విత్తనాల శేఖర్, అడ్డగళ్ల వెంకట సాయిరామ్, పితాని నరసింహారావు, దొమ్మేటి శివరాం, పీకే రావు, కుడిపూడి విద్యాసాగర్, నెల్లి దుర్గాప్రసాద్, జక్కంపూడి వాసు, మొల్లేటి త్రిమూర్తులు, కొంబత్తుల ఏసు, కుసుమ వెంకటేశ్వరరావు, నూకపెయ్యి రాజేంద్రప్రసాద్, గుత్తుల మధు పాల్గొన్నారు.

స్పౌజ్ పెన్షన్ అందజేత



విశాలాంధ్ర - కరప : కరప మండలంలో కొత్తగా మంజూరైన 166 పెన్షన్లను మే ఒకటో తారీఖున భర్త పెన్షన్ పొందుతూ చనిపోయిన వారి భార్యలకు కొత్త పెన్షన్లను మంజూరు చేయడం జరిగిందని ఎంపీడీవో ఎం అనుపమ పేర్కొన్నారు. కరప సూర్యారావుపేటలో భర్త బోలా సింహాద్రి పెన్షన్ పొందుతూ చనిపోయిన వారి యొక్క భార్య బోలా ధనలక్ష్మీ కొత్త పెన్షన్ కూటమి నాయకులతో కలిసి గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి చేతుల మీదుగా అందించడం జరిగింది. పంచాయితీ కార్యదర్శి నిర్మలా దేవి, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఐక్యత,పోరాటాలకు నిదర్శనం మేడే

విశాలాంధ్ర - అనపర్తి : మే డే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగానిలుస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఐటిసి ప్రాంతంలో మే డే కార్మికుల దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి టిఎన్టియుసి జెండా ఆవిష్కరించారు. మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు (శ్రీను), కార్మిక సంఘం నేతలు, కార్మికులు ఇంకా పలువురు ఎన్ డి ఏ నేతలు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర – గండేపల్లి/పిఠాపురం : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని కాకినాడ జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధ్యక్షులు బి దుర్గారాణి అన్నారు. కాకినాడ జిల్లా స్త్రీ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిని కుమారి కె విజయ ఆదేశాల మేరకు అక్షయ తృతీయను పురస్కరించుకొని పిఠాపురం సిడిపిఒ సి హెచ్ ఎస్కె దుర్గా దేవి ఇకపై వివాహ ముహూర్తాలు సమయం కావున పిఠాపురం పాదగయ ఆలయం నందు బాల్య వివాహ వ్యతిరేక ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో గోపాల కృష్ణ, ఎండిఒ చిన్నారావు, ఆలయ ఈవో శ్రీనివాస్, డిసిపియు కౌన్సిలర్ బి దుర్గారాణి, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆలయంలో భక్తులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. Icps కౌన్సిలర్ దీ దుర్గారాణి మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు అమ్మాయికి 21 సంవత్సరాల వయసు అబ్బాయికి పూర్తికాకుండా వివాహం చేసినట్లయితే దాన్ని బాల్య వివాహంగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని , బాల్య వివాహాల సమాచారం ఎవరికైనా తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా 181, 100కి కాల్ చేసి తెలపాలని పిలుపునిచ్చారు.

పేద ప్రజల అభ్యున్నతికి కృషి

విశాలాంధ్ర - అనపర్తి : పేద ప్రజల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం కుతుకులూ రులో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు లబ్ధిదారులకు ఎమ్మెల్యే నల్లమిల్లి స్వయంగా అందజేశారు. ఎంపిడిఓ రామకృష్ణారెడ్డి, సర్పంచ్ గొల్లు హేమ తులసి, కర్రి చిన్నారెడ్డి, ఇంకా పలువురు ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

షర్మిలను గృహ నిర్బంధం చేయడం అమానుషం



విశాలాంధ్ర - కడియం : అమరావతి రాజధాని ప్రాంతంలో పర్యటన చెయ్యడానికి వెళుతున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను గృహ నిర్బంధం చేయడం పట్ల రాజమహేంద్రవరం రూరల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తాడాల కొండ్రాజు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా, ఎక్కడకు అయినా వెళ్లే హక్కు ఉందన్నారు. దుర్మార్గంగా పోలీసులు మహిళ అని చూడకుండా పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ను బలవంతం గా గెంటడం పట్ల తీవ్రంగా నిరసిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. షర్మిలకు ఏదైనా హాని జరిగితే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేతలను అణగదొక్కాలని ప్రభుత్వం చూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం కుముదవల్లి గ్రామంలో భీమవరం నియోజకవర్గం రెడ్డి సంక్షేమ సేవా సంఘం వారి అధ్వర్యంలో గురువారం మజ్జిగ చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ మండు వేసవిలో సేవా దృక్పథంతో ప్రజల దాహార్తిని తీర్చేలా చల్లని మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయటం శుభపరిణామన్నారు. గత రెండు సంవత్సరాలుగా దాతల సహకారంతో చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు గురివెళ్ళ పెద్దిరెడ్డి, రాగాల కృష్ణారెడ్డి, రాగాల ఆదినారాయణ రెడ్డి, సంఘం అధ్యక్షులు దల్లి వెంకటరెడ్డి సెక్రెటరీ బైరెడ్డి ఎర్రయ్య కోశాధికారి రాగాల ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

వేసవి జ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : చదరంగం ఆటను నేర్చుకోవడం వలన మేధోశక్తిని పెంపొందించుకోవచ్చని, గ్రంథ పాలకురాలుయు. రాముడు తెలిపారు. స్థానిక శాఖ గ్రంథాలయం వద్ద చిన్నారులకు నిర్వహిస్తున్న వేసవి జ్ఞాన శిబిరం నాలుగో రోజు చేరుకోవడంతో, విద్యార్థినీ విద్యార్థులకు ఎస్ బి జి శేఖర్ చదరంగం ఆటను ఎలా ఆడాలి, అని చదరంగం ఆట యొక్క ప్రాముఖ్యం తను తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించి, కాగితపు జెండాలు ఏ విధంగా తయారు చేయాలో నేర్పించారు. గ్రంథాలయ సిబ్బంది, చదువరులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉగ్రవాదులు దాడిలో మృతులకు నివాళులు

విశాలాంధ్ర- ఉంగుటూరు : జమ్మూ కశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడిలో మరణించిన వారికి గురువారం ఉంగుటూరు మానవత, వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంతాప సభ జరిగింది. రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. రాష్ట్ర మానవతా సంస్థ అధ్యక్షులు జానకిరామరాజు, రాష్ట్ర వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణ మూర్తి, మండల వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, కొల్లి నాగు, పిల్లా రామకృష్ణ, పాతూరి వంశీకృష్ణ, పాండ్రకుల శ్రీనివాసరావు, బండారు మధుబాబు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం విద్యుత్ వినియోగదారులకు రేపు అనగా 03 తేదీన శనివారం గణపవరం మండలంలో వరదరాజపురం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గణపవరం జల్లి కొమ్మర వరదరాజపురం కొత్తపల్లి వల్లూరు వాకపల్లి వీరే శ్వరపురం ముగ్గళ్ళ అర్ధవరం గ్రామాల పరిధిలో ఉన్న వినియోగ దారులందరికీ ఉదయం 07 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తాడేపల్లిగూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె నరసింహమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గణపవరం సబ్ స్టేషన్ మరమ్మతు నిమిత్తం మరియు కొత్త లైన్లు నిమిత్తం, పాత లైన్లు మరమ్మత్తులు నిమిత్తం కావున వినియోగదారులు అందరూ సహకరించవలసినదిగా ఆయన కోరారు.

ఎమ్మెల్యే పెన్షన్లు అందజేత

విశాలాంధ్ర-లింగపాలెం: పెన్షన్ దారులకు సకాలంలో కూటమి ప్రభుత్వం పెన్షన్లు అందిస్తుందని వీటిని సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ తెలిపారు. లింగపాలెంలో జరిగిన పెన్షన్ పంపిణీలో ఈయన పాల్గొని పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా రోషన్‌కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందిస్తున్న ప్రతి పథకాన్ని సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వాణి, లింగపాలెం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గరిమెళ్ళ చలపతి,మాజీ ఎంపీపీ మోరంపూడి. మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు కల్పించాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం: మండలంలోని బొర్రంపాలెం గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు వెంటనే కల్పించాలని గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గుండె పాండురంగ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలోని బొర్రంపాలెం గ్రామంలో ఉపాధి హామీ పనులు జరిగి దాదాపుగా 8 నెలలు కావస్తుంది అన్నారు. పనులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ , మే నెలల్లో ఉపాధి పనులు ముమ్మరంగా జరుగుతాయని పనులు కల్పిస్తామని అధికారులు చెబుతున్నప్పటికి అటువంటి పరిస్థితులు గ్రామాల్లో ఎక్కడా కానరావడం లేదని వాపోయారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం పని అడిగిన వెంటనే పని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన తెలిపారు. పనులు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి బొర్రంపాలెం గ్రామంలో ఉపాధి కూలీలకు తక్షణమే ఉపాధిని చూపించాలని,మండలంలో కూడా పనులు లేని ప్రదేశాల్లో పనులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలతో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.

దాతల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-నిడమర్రు: వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని ప్రజలు దాహం తీర్చడానికి దాతల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు(వాసు బాబు) అన్నారు. గురువారం నిడమర్రు మండలం అడివికొలను గ్రామంలో వైస్సార్సీపీ నాయకులు నిమ్మల బుజ్జి ఆధ్వర్యంలో ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వాసు బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ

విశాలాంధ్ర-భీమవరం: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి ఏ.సూర్య కుమారి గురువారం భీమవరం మండలం చినఅమీరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పింఛన్ల పంపిణీ సక్రమంగా జరుగుతుందా, ఎవరైనా సిబ్బంది డబ్బులు అడుగుతున్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పింఛన్ల సక్రమంగా అందిస్తున్నారని, మాకు ఎటువంటి ఇబ్బంది లేదని లబ్ధిదారులు చెప్పడంతో ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి కుటుంబ యోగక్షేమాలు, పిల్లల చదువులు గురించి ఆరా తీశారు. పింఛను సొమ్ము దుర్వినియోగం చేయకుండా కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో ఆర్.ఐ నాగభూషణం, గ్రామ పంచాయితీ కార్యదర్శి దుర్గాప్రసాద్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

ఘనంగా బత్తుల వెంకట లక్ష్మీ జన్మదిన వేడుకలు

-మూడు మండలాల్లో ప్రారంభించిన మజ్జిగ చలివేంద్రాలు

విశాలాంధ్ర-రాజానగరం, సీతానగరం : ద్విచక్ర వాహన దారులు, ప్రయాణికులు ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని జనసేన పార్టీ నా సేన నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి అన్నారు. ఎమ్మెల్యే సతీమణి, జనసేన పార్టీ నా సేన నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజక వర్గంలోని రాజానగరం,సీతానగరం,కోరుకొండ మూడు మండలాల్లో ప్రధాన కూడలిలో గురువారం మజ్జిగ చలివేంద్రాలు ప్రారంభించారు. అలాగే జనసైనికులు ఏర్పాటు చేసిన భారీ కేకు కోసి అభిమానులకు తినిపించారు.దీనిలో భాగంగా రాజానగరం కేంద్రం వద్ద ప్రజలకు స్వయంగా ఆమె మజ్జిగ అందజేశారు. అనంతరం స్థానిక సాయిబాబా ఆలయాన్నీ సందర్శించి బాబా గారిని దర్శించుకున్నారు. దీనిలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు సాధారణంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతి గురువారం ఆలయ కమిటీ నిరవించే అన్నవితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉండటం వలన బాటసారులకు, చిరు వ్యాపారస్తులకు, ప్రయాణికులకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,వీరమహిళలు, జనసైనికులు, అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా కార్మికుల దినోత్సవం

- సిఐటీయూ జిల్లా నాయకులు జయకర్

విశాలాంధ్ర- తాళ్లపూడి : రోజుకు ఎనిమిది గంటల పని దినాలను కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న నేపథ్యం లో చేపట్టే ఉత్సవమే మే డే అని యూ.టి.ఎఫ్ జిల్లా నాయకులు జయకర్ పేర్కొన్నారు. మే డే సందర్భం గా మండల కేంద్ర మైన తాళ్లపూడి లో సి.ఐ.టి.యూ అనుబంధ సంస్థలు అయిన తాపీ పనివార్ల సంఘం, ఆశా కార్యకర్తలు సంఘం అధ్వర్యం లో జరిగిన మే డే వేడుకల్లో జయకర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పంచాయతి ఎదురుగా బస్టాండ్ ఆవరణలో గ్రామ మాజీ సర్పంచ్ నామన పరమేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరై సి.ఐ.టి.యు జెండాను ఆవిష్కరించారు. అనంతరం రైస్ మిల్ సెంటర్ వరకు కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. రైస్ మిల్ సెంటర్ వద్ద ఆశ కార్యకర్తల సంఘ నాయకురాలు జె.వి.కుమారి మాట్లాడుతూ, కార్మికులు తమ న్యాయమైన కోర్కెలు సాధించు కోవాలంటే ఐక్యత గా ఉండాలని అన్నారు. తాపీ పని వారల సంఘ నాయకులు దూళ్ల గోపాలరావు, నాయకులు ఉప్పె కేదారేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు. తాళ్లపూడి లోని మరో కార్యక్రమం లో ఈశ్వర యేసు కార్మిక సంఘం మే డే వేడుకలు జరిపాయి. అధ్యక్షులు మైగాపుల ఆంజనేయులు అధ్యక్షతన పతాకావిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమం లో సంఘ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు. ఉపాధ్యక్షులు దేవన సత్యనారాయణ, సభ్యులు బల్లె శీను, ఆకుల కృష్ణ, దోసపూడి వెంకటేష్, దేవన వెంకటేష్, గొల్ల కృష్ణ తదితరులు హాజరుకాగా, జంగా లక్ష్మీపతి, జయకర్ తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ రురల్ : ప్రపంచ కార్మికుల దినోత్సవం కాకినాడ రూరల్ మండలం వలస పాకల కేంద్రంగా పారిశ్రామిక ప్రాంతంలో మేడే దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. వలస పాకల సుందరయ్య కాలనీ సిఐటియు కార్యాలయం నుండి వలసపాకల సెంటర్, పంచాయితీ, బీసీ కాలనీ, రమణయ్యపేట, వాకలపూడి, సూర్యారావుపేట, తమ్మవరం, తిమ్మాపురం, పండూరు, పెనుమర్తి, సర్పవరం గ్రామలలో, పారిశ్రామిక ప్రాంతంలో రిలయన్స్ పరిశ్రమ, ఓఎన్జిసి కార్యాలయం, ప్యారి సుగర్, ఎన్ఎఫ్సిఎల్ పరిశ్రమ సెంటర్లో కార్మికులు బైక్ ర్యాలీగా వెళ్లి సిఐటియు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ రూరల్ కార్యదర్శి తొట్టిపూడి రాజా మాట్లాడుతూ 1886 మే 1 తేదీన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని అమెరికా చికాగో నగరంలో పెద్ద ఎత్తున సమ్మె నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమ్మెలో మూడున్నర లక్షల మంది కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు. కార్మికుల ఐక్యతను చూడలేని అమెరికన్ ప్రభుత్వం, పెట్టుబడిదారి వర్గం అత్యంత దారుణంగా కార్మికుల సమ్మెపై దాడి చేసింది. ఈ దాడిలో కార్మిక నాయకులైన పార్సన్, స్పైన్, ఫిషర్, ఎంగెల్స్ రక్తపు మడుగులో మరణించారన్నారు. ఆనాటి నుండి ప్రపంచవ్యాప్తంగా కార్మికుల దినోత్సవం మే1 తేదీన హక్కుల కోసం పోరాడే రోజుగా జరుపుకుంటున్నాం న్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు కార్మికులను కట్టు బానిసలు చేయాలని చూస్తుందన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలందరూ ఇంటికే పరిమితం అయితే మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో కార్మికులకు సంబంధించిన 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ లను తెచ్చి అమలు చేయాలని చూస్తుంది అన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ అమలయితే కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు మాట్లాడే హక్కు కనీస వేతనం అడిగే హక్కు కోల్పోతారు అన్నారు. ఇప్పటికే కార్పొరేట్ సంస్థలు రోజుకి 8 గంటలు కాదు 10 గంటలు, 12 గంటలు పని చేయాలని ప్రకటన చేస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక చట్టాలను కాపాడాలని, నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను కూడా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ రూరల్ మండలం నాయకులు అంబటి రామకృష్ణ, ఆత్మారి వి కృష్ణాజీ, కార్యకర్తలు పంతాడి నూకరాజు, అంగడి శీను, సంగీతరావు, దుర్గాప్రసాద్, దడాల ఆదర్శ కార్తీక్, రాంబాబు, సింహాద్రి, సల్మాన్ రాజ్, గోవిందు, సురేష్, రామకృష్ణ, నూకరాజు, రాము, రాజేశ్వరి, దేవి, సింహాద్రి, రవి, రమణారెడ్డి, వెంకటరమణ, నాగేశ్వరరావు అంగన్వాడి, ఆశ, పంచాయతీ, ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.